


8వ పేజీలో...

# త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 27, జనవరి 2025 16 పేజీలు




# నెరవేరుతున్న పేదల.. సొంతింటి కల

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)**

సంక్షేమ రాజ్యానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిల్చిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ ,జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట మండలం, కె టి అన్నారం గ్రామంలో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకి ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు అనే నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తమని తెలిపారు.

ప్రజలందరు కలిసి ఎన్నకున్న ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిన ఒక్క సంవత్సరం లోనే ఆరు గ్యారెంటీ లు అమలు చేశామని , ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా ఒక్కొక్క ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 22 వేల కోట్లతో రైతులకి రుణమాఫీ చేశామని, సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12,000 ఈరోజు నుండి ఇస్తున్నామని అన్నారు. భూమిలేని రైతు కూలీల కొరకు 12,000 ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకి ఇళ్ళు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లు గా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తు లు స్వీకరిస్తున్నామని,పరిశీలన చేసి అర్హత ఉంటే

2 లో..

- సంక్షేమ రాజ్యానికి చిరునామాగా తెలంగాణ
- ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
- నిరంతరం దరఖాస్తుల ప్రక్రియ
- నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



# సంక్షేమమే ధ్యేయంగా.. ముందుకు

- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- పథకాల అమలులో అధికారుల కృషి ఎనలేనిది
- జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్
- పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్
- ఆకట్టుకున్న స్టాల్స్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ తేజస్ నందలాల్

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)**

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.ఆదివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ వేడుకలలో భాగంగా కలెక్టర్ పోలీస్ వారిచే గౌరవ వందనం

2 లో..

# సంక్షేమ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి, జనవరి 26 ప్రభాతవార్త :*

జిల్లా వ్యాప్తంగా 76 వగణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఎం. హనుమంతరావు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లాలో అమలైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పై ప్రసంగించారు. నేటి నుంచి ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇం డ్లపథకాలు అమలు చేస్తూ, నూతన రేషన్ కార్డులుఅందిస్తున్నట్లు తెలిపారు.

16వపేజీలో...

# నెరవేరుతున్న పేదోడి సొంతింటి కల

**(మొదటి పేజీ తరువాయి..)**

అందరికి అందజేస్తామని తెలిపారు. అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులని గుర్తించాలని అలాగే ప్రజలు ఎవరికైనా అర్హత లేకుండా పథకాలు పొందితే తెలియజేసి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. అందరికి సంక్షేమ పథకాలు అమలు చేయుటకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని క్యాబినెట్ అంత నిరంతరం కృషి చేసి సంక్షే మ పథకాలు చివరి వ్యక్తి వరకు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సభకి అధ్యక్షత వహించిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు పార్టీలు ఇచ్చిన వాగ్దానాల మేరకు అన్ని పథకాలు అందజేయాలనీ, అధికారంలో ఎవరు ఉన్న ప్రజలకి ఏమైతే అత్యవసరం ఉంటాయో వాటిని గుర్తించి ఒక్కొకటి అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలిపారు. కాళేశ్వరం నీరు గతంలో తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల తోపాటు కోదాడ కొంతమంది బాగానికి నీరు ఇచ్చి రైతులను ఆదుకున్నామని రైతులు ఇబ్బంది పడుతున్నారని నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించి రైతులని ఆదుకోవాలని అన్నారు. ఈ రోజు విడుదల చేసిన నాలుగు పథకాలు అర్హులైన అందరికి ఇవ్వాలని, ఎవరికైనా రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదం తో 13 నెలల క్రితం అధికారం లోకి వచ్చి నేడు ఒకేరోజు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పథకాలు ప్రారంభించటం శుభపరిణామము అని, ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీ లు అమలు చేస్తున్నామని తెలిపారు. పేదవానికి పదేండ్ల క్రితం పక్కా ఇళ్ళు నిర్మించామని మళ్ళీ ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో ఇళ్ళు కట్టుకునే ప్రతి పేదవానికి 5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు అనే నాలుగు పథకాలు అమలు చేస్తామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ప్రజాపాలన గ్రామ సభలో సంక్షేమ పథకాల జాబితా లో పేరు లేకపోతే ఆందోళన పడాల్సిన అవసరం లేదు ఆ జాబితా ప్రజాపాలన, కుల గణన, మీ సేవలో దరఖాస్తు చేసుకున్న పేర్లు మాత్రమే చివరి జాబితా కాదు అని రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ అన్నారు. నేడు ప్రారంభించిన నాలుగు పథకాలకు పథకం వారీగా మరోసారి కింద చూపిన విధంగా అర్హతలనుకలెక్టర్ ప్రజల కి తెలియపర్చారు. ప్రజాపాలన గ్రామ సభలో చదివిన పేర్లు గతంలో ప్రజాపాలన సభలో, కులగణన సర్వేలో, మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న పేర్లు మాత్రమే అని ఆ జాబితాలో పేర్లు లేకపోతే ఆందోళన పడకుండా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు కొరకు మెట్ట పొలం ఏడున్నర ఎకరాలు, తరి పొలం మూడున్నర ఎకరాలు ఉన్నవారు అర్హులని, గ్రామీణ ప్రాంతం లో 1,50,000 ఆదాయం అలాగే పట్టణ ప్రాంతం లో 2,00,000 ఆదాయం ఉన్నవారు అర్హులని అంతకు మించి ఆదాయం ఉన్న, పరిధికి మించి పొలం ఉన్న, కుటుంబ సభ్యులలో ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఉన్న, ఆదాయ పన్ను కట్టిన వారు రేషన్ కార్డుకి అనర్హులు అవుతారని తెలిపారు. అర్హులైన చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు ఇస్తామని అప్పటి వరకు నిరంతరం రేషన్ కార్డులకి దరఖాస్తు చేసుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వారు కొత్త కార్డు కొరకు, పిల్లల పేర్లు రేషన్ కార్డులో లేకపోతే అదనపు కుటుంబ సభ్యులుగా రేషన్ కార్డులో చేర్చుటకు ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రం లో దరఖాస్తు ఎప్పుడైనా చేసుకోవచ్చుని కలెక్టర్ అన్నారు. పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని ప్రభుత్వం తరుపున అర్హులైన ఇల్లు కట్టుకునే యస్ సి, ఎస్టీ వర్గాలకి చెందిన వారికి 6 లక్షలు, బి సి అలాగే అగ్రవర్ణ పేదలకు 5 లక్షలు ఆర్థిక సహాయం చేయబోతుందని గ్రామ సభలలో చదివిన జాబితాలో పేరు లేకపోతే ఎంపిడిఓ కార్యాలయం లోని ప్రజాపాలన సేవ కేంద్రం లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చుని సూచించారు. మొదట సొంత స్థలం ఉన్న పేద వారికి ప్రాధాన్యతనిస్తూ దశల వారీగా అందరు ఇల్లు కట్టుకున్నేదుకు ప్రభుత్వం సహాయం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కొరకు సంవత్సరానికి రెండు విడుతలలో కలిపి 12000 ఆర్థిక సహాయం చేస్తారని అర్హులైన వారి జాబితా లో పేరు లేకపోతే ప్రజాపాలన సేవ కేంద్రం లో దరఖాస్తు చేసుకోవాలని తదుపరి అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సేద్యం చేయు భూమికి రైతు భరోసా వర్తించేలా చూస్తారని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని నిరుపేద రైతు కూలీలకి తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి రెండు విడుతలలో 12000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తుందని 202324 ఆర్థిక సంవత్సరం లో 20 రోజులు ఉపాధి హామీ పథకం చేసి భూమి లేని వారు అర్హులు, అర్హత ఉండి పేరు లేకపోతే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రం లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు . నాలుగు పథకాలకి ఎలాంటి పైరవిలకి ఆస్కారం లేకుండా కుల, మతాలకి అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కె టి అన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 123 లబ్ధిదారులు ఉన్నారని (స్థలం ఉన్న వారు 101, స్థలం లేనివారు 33) వారిలో ఉయ్యాల ఉమ, వీరమళ్ళు యమున, నక్కల సుస్మిత, కొప్పు ఉమ, సాహిని రెస్మా లకి, నూతన రేషన్ కార్డులు 104 మంది లబ్దిదారులు ఉన్నారని వారిలో కప్పల మోనిక, మాద్గుల రమణ, నక్కల సంధ్య, కొణిదెల సుస్మా, వీరమళ్ళ త్రివేణి లకు అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 18 మంది లబ్దిదారులున్నారని గంధం లక్ష్మమ్మ, సామ లక్ష్మమ్మ, కూరెళ్ల జానకమ్మ, మహిశరావు శాంతి, షేక్ షాతాబి లకి అలాగే రైతు భరోసా కింద 865 మంది రైతులకి చెందిన 1502 ఎకరాలు సాగు చేయుటకు యోగ్యత ఉందని గుర్తించటం జరిగిందని ఎకరానికి 6000 చొప్పున కప్పల పద్మ, నక్కల యాదమ్మ, కప్పల మంగమ్మ లకి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా అర్హత పత్రాలు అందజేశారు. మిగిలిన వారికి శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పథకాల అర్హత పత్రాలు లబ్దిదారులకి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ వేణు మాధవ్, డి ఆర్ డి ఓ వి వి అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, డి పి ఓ నారాయణ రెడ్డి, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంపిడిఓ, పంచాయతీకార్యదర్శి, అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమమే ధ్యేయంగా ముందుకు

**(మొదటి పేజీ తరువాయి..)**

స్వీకరించి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజలను ఉదేశించి ప్రసంగిస్తూ 76వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జరుపుకుంటున్న వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, పాత్రికేయులకు, విద్యార్ధినీ విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం మనందరికి పండుగ రోజు. ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డా. బి.ఆర్. అంబేడ్కర్ గారి సారధ్యంలో భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నామని భారత దేశ స్వాతంత్రం కోసం పోరాటం సాగించిన అమరవీరులకు, భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగవేత్తలకు ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను అని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించబడిన భారత రాజ్యాంగం వివిధ వర్గాలకు, ముఖ్యంగా సమాజంలోని అణగారిన మరియు అణచివేతకు గురైన వర్గాలకు ప్రయోజనం చేకూర్చిందని రాజ్యాంగం గిరిజనుల మరియు షెడ్యూల్డ్ కులాల అభ్యున్నతికి, ప్రత్యేక రక్షణలు మరియు నిబంధనలను, విద్యా మరియు ఉపాధిలో రిజర్వేషన్లు, మహిళలకు ఓటు హక్కుతో సహా సమాన హక్కులు, మైనారిటీ హక్కుల రక్షణ వారి ప్రయోజనాలు, సామాజిక మరియు ఆర్థిక న్యాయంపై ప్రాధాన్యత, అలాగే రాష్ట్ర విధానం యొక్క ఆదేశిక సూత్రాలు, సమాజంలోని పేద మరియు బలహీన వర్గాల సంక్షేమాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరించి పదిన్నర సంవత్సరాలు పూర్తి చేసుకొన్నమని, రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కొరకు అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయుచున్నదని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని మీకు తెలియ చేయుటకు సంతోషిస్తున్నానని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రక్రియలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈ నాలుగు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ పథకాల వివరాలు 21 జనవరి నుండి 24 జనవరి వరకు జరిగిన ప్రజాపాలన గ్రామ, వార్డు సభల్లో ప్రజలకు వివరించి ఇంకనూ మిగిలిన దరఖాస్తులను కూడా తీసుకోవడం జరిగుతుందని జిల్లాలోని ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు లబ్ది చేకూర్చాలనేది ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే మొదటి ప్రాధాన్యతగా గుర్తిస్తూ వ్యవసాయ అభివృద్ధిలో భాగంగా పంట వేసిన, వేయకున్న సాగుకు యోగ్యమైన భూములకు "రైతుభరోసా" సహాయాన్ని సంవత్సరానికి ఎకరాకు 10 వేల నుండి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం అమలు చేస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 202324 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులకు హాజరైన, భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి కొత్త రేషన్ కార్డు దరఖాస్తులను మరియు అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి అర్హులందరిని అదనపు కుటుంబ సభ్యులుగా చేర్చడంతో పాటు కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని తెలిపారు. ప్రభుత్వం నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున ఇల్లు లేని నిరుపేదలకు వారి స్వంత స్థలంలో ఇల్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయుటకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని లబ్దిదారులకు 5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశలలో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ మోడ్ పద్దతిలో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మహా లక్ష్మీ పథకం క్రింద రాష్ట్రంలో మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని ఇప్పటి వరకు జిల్లాలో 2 కోట్ల 16 లక్షల ఉచిత ప్రయాణాలకు గాను మహిళలకు 115 కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం క్రింద 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం ఒక లక్ష 45 వేల లబ్దిదారులకు 4 లక్షల 52 వేల సిలిండర్లు ఇవ్వగా ప్రభుత్వం నుండి 13 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ అన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహజ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. . తెలంగాణ ప్రభుత్వం ధరణి స్థానంలో సమగ్రమైన కొత్త భూభారతి (ఆర్వోఆర్ చట్టం) 2025 ని తీసుకొచ్చింది. 202425 సంవత్సరంలో ఇప్పటి వరకు 285 మంది రైతులకు సంబంధించిన వారి నామినీలకు 14 కోట్ల 25 లక్షల రూపాయలు జమచేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రూపాయికి కిలో బియ్యం పథకము ద్వారా 610 చౌక ధరల దుకాణాల ద్వారా జిల్లాలో ఉన్న 3 లక్షల 24 వేల 165 కుటుంబములకు ఆహార భద్రత పథకం క్రింద ప్రతి మాసమునకు 5943 మెట్రిక్ టన్నుల సబ్సిడీ బియ్యం లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుచున్నదని తెలిపారు. రైతుకు మద్దతు ధర చెల్లించుటకు జిల్లాలో వానాకాలం 202425 పంట కాలంలో 316 ధాన్య సేకరణ కేంద్రాల ద్వారా క్వింటా ఒక్కంటికి గ్రేడ్ ఎ రకం రూ. 2320 మరియు కామన్ రూ. 2300 చెల్లించి 2 లక్షల 26 వేల 854 మెట్రిక్ టన్నుల ధాన్యమును కొనుగోలు చేసి 526 కోట్ల రూపాయలు రైతుల బ్యాంక్ ఖాతాల ద్వారా జమ చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. వానాకాలం 202425 సంవత్సర కాలంలో క్వింటా బోనస్ 500 రూపాయలు చెల్లించి 22 వేల 667 మంది రైతుల వద్ద ఒక లక్ష 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యమును ఖరీదు చేయడం జరిగినదని ఇట్టి ధాన్యం బోనస్ రూ. 59 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగినదని తెలిపారు. జిల్లాలో రూ.20 కోట్ల వ్యయముతో 3 వేల 373 వ్యవసాయ ఉచిత విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగింది. నూతనంగా రూ. 25 కోట్లతో 33/11 కే.వి. సబ్ స్టేషన్ లు మంజూరు కాబడినవని తెలిపారు . 24 గంటలు నిరంతరాయ ఉచిత విద్యుత్ సరఫరాను అందిస్తుంది. దీని వలన జిల్లాలో గల ఒక లక్ష 53 వేల 678 మంది వ్యవసాయ వినియోగదారులు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. 33 కే.వి., 11 కే.వి., ఎల్టీ లైనులు కలిపి మొత్తం 735 కిలో మీటర్ల లైన్, మధ్యంతర పోల్స్, డామేజ్ పోల్స్ స్థానం లో కొత్తవి ఏర్పాటు మరియు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్స్ మొత్తం 15 వేల 94 పనులను రూ. 68 కోట్లతో ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఒక పడక గది పథకము హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో గల సీతారామస్వామి గుట్ట వద్ద (2160) గృహముల నిర్మాణము కొరకు రూ. 75 కోట్లు మంజూరు అయినవని తెలిపారు. 4,264 గృహముల పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగింది, వాటిలో 3,225 గృహముల నిర్మాణము రూ. 186 కోట్లతో పూర్తి చేయడం జరిగిందని వీటిలో 2,024 గృహములను లబ్దిదారులకు పంపిణి చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. హత్య నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు నిందుతులను ఎలా గుర్తు పడతారో, అలాగే రోలెక్స్ అనే జాగీలం డ్రగ్స్, గంజాయి అనే మత్తు పదార్థాలు ఉన్న సంచిని ఎలా గుర్తు పడుతుందో చూపించి జాగిలాలు పరేడ్ గ్రౌండ్ లో ప్రజలందరిని ఆకట్టుకున్నాయి.

విద్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అపూర్వ పాఠశాలకి చెందిన వినికిడి లోపం ఉన్న విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకర్షించాయి. అలాగే మోతె కేజీబివి విద్యార్థులు, శ్లోక పాఠశాల విద్యార్థులు, చివ్వేంల బాలుర సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు, ఆత్మకూరు బాలికల సోషల్ వెల్ఫేర్ విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. విధి నిర్వహణ లో మంచిగా విధులు నిర్వహించిన ఉద్యోగులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రశంస పత్రాలు అందజేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ చే ఏర్పాటు చేసిన జిల్లాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శన ని కలెక్టర్ ప్రారంభించారు. తదుపరి వివిధ శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ని జిల్లా ఎస్పి తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు.

ఈ కార్యక్రమం లో కోదాడ శాసన సభ్యురాలు నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, అదనపు ఎ స్పి జనార్ధన్ రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి వి వి అప్పారావు, ఆర్ డి ఓ వేణుమాధవ్, సి పి ఓ కిషన్, డిపిఓ నారాయణ రెడ్డి, డి ఈ ఓ అశోక్, డి టి డి ఓ శంకర్, యస్ సి వెల్ఫేర్ అధికారి లత, మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి



**పెద్దవూర జనవరి 26 ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తలూరు గ్రామంలో రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డ్ నాలుగు పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రతి నిరుపేద ఇంటికి సంక్షేమ పథకాలు చేరడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పబ్బు గిరి,నులక శోభా రమణా రెడ్డి మాజీ సర్పంచ్ , మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, తహసిల్దార్ సరోజ పావని, ఎంపీడీవో సుధీర్ కుమార్, ఏవో సందీప్ కుమార్ లు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 26.*



నాగార్జునసాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఆర్ఐ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీధర్ రావు పాల్గొన్నారు, ముందుగా మహాత్మ గాంధీజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,చిత్రపటానికి పూలమాల లేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఎస్ పి ఎఫ్ ఆర్ఐ శ్రీనివాసరావు,వారి సిబ్బంది సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు, అనంతరం గణతంత్ర దినోత్సవం విశిష్టతను వివరించారు,ఈ సందర్భంగా ప్రాజెక్టు సూపరిండెంట్ ఇంజనీరింగ్ శ్రీధర్ రావు మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని పెంచేలా ప్రతి ఉద్యోగులు కృషి చేయాలన్నారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించిన హక్కులను మానవ విలువలను కాపాడాలని ఆయన అన్నారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ,ఎస్ పి ఎఫ్ ఆర్ఐ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఏ దేశంలోని లేని రాజ్యాంగాన్ని మన దేశంలో రాజ్యాంగాన్ని సృష్టికర్త దేశ గర్వపడేలా రాజ్యాంగ సృష్టించిన గొప్ప మహనీయులు బిఆర్ అంబేద్కర్ అని అన్నారు,ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు, జేఈలు,కృష్ణయ్య,తదితరులు ఉన్నారు ఎస్పీఎఫ్ ఎస్సై రఘుబాబు,ఏ ఎస్ఐ లు,పుల్లయ్య,మహమూద్,సిబ్బంది,పాల్గొన్నారు.

## అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేత

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి 26** నిడమనూరు మండలంలో తుమ్మడం గ్రామపంచాయతీ లో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకాలు మంజూరైన పత్రాలు అర్హులకు ఆదివారం లబ్ధిదారులకు మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు అందరికీ అందుతాయని ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుర్రం వెంకటేశం, తహసిల్దార్ కృష్ణయ్య, వ్యవసాయ శాఖ అధికారి ముని కృష్ణయ్య, ఏపీవో శ్రీనివాస్, ఎస్సై గోపాలరావు, సీనియర్ అసిస్టెంట్ సందీప్, ఆర్. ఐ. శ్రీనివాస్, సెక్రటరీమధు,లింగయ్యలబ్ధిదారులు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 26:*



76వ గణతంత్ర దినోత్సవాన్ని అనుముల మండలంలో, హాలియా మున్సి పాలిటీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యా లయంలో తహసిల్దార్ రఘు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రామదుర్గారెడ్డి, పోలీస్ స్టేషన్ లో సీఐ జనార్దన్ గౌడ్, ఎస్ఐ సతీష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వెంకటరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసులో సరిత జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు కాతోజు ఎల్లయ్య చారి, వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో రాయప్రోలు మురళి శర్మ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, టిఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, న్యూ కిడ్స్ పాఠశాలలో మనాది రవీందర్, టైం పాఠశాలలో మంద నరేందర్ రెడ్డి, కృష్ణవేణి లో నిమ్మల లక్ష్మారెడ్డి, ఆకాంక్ష స్కూల్లో మేడిపల్లి మోహన్ రావు, శ్లోకాలో కుకుడాల ఆంజనేయులు, లక్ష పాఠశా లలో చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వి ఎస్ ఆర్ పాఠశాలలో షివర్ల వెంకటయ్య, అదేవిధంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, కళాశాలలో , పాఠశాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మలిగి రెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, జూపల్లి శ్రీనివాస్, గౌని రాజా రమేష్ యాదవ్, చెన్ను వెంకటనారాయణ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, తక్కలపల్లి సైదులు, ప్రసాద్ నాయక్, గౌస్ , రఘుపతి రెడ్డి, మోసంగి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, మోహినిద్దీన్, పాండు నాయక్ , నేర్మటి వెంకటరెడ్డి, భానుచందర్ రెడ్డి, పొదిలి కృష్ణ, నామని సుధాకర్, బాబుదిన్, నకిరేకంటి సైదులు, కున్రెడ్డి కృష్ణారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, సత్యనారాయణరెడ్డి, రంజితు , పోశం వెంకట్ రెడ్డి, హనుమంతరావు, అన్వర్, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు:

మండల స్పెషల్ ఆఫీసర్ ఘనంగా గణతంత్ర దినోత్సవం



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 26:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని అనుముల మండలం స్పెషల్ ఆఫీసర్ బిక్షపతి అన్నారు. ఆదివారం అనుముల మండలం కొరివేనిగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలలో నాలుగు గారెంటీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతుబంధు అర్హులైన వారందరికీ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గ్రామసభలలో, ఎంపీడీవో కార్యాలయంలో పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని అర్హత ఉంటే తప్పకుండా పథకాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత, ఏవో సరిత, అనుమల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పసునూరి కిరణ్ రెడ్డి , పిల్లి ఆంజనేయులు, నకిరే కంటి సైదులు, నవీన్, అంజి, నరసింహ, వెంకన్న, సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**డిండి, జనవరి 26, ప్రభాతవార్త** డిండి మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రాజు, ఎమ్మార్వో కార్యాలయం వద్ద తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఐకెపి కార్యాలయం వద్ద పురుషోత్తం, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎస్పీ వెంకన్న , గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి జంగయ్య, పశువుల దవాఖాన వద్దా వెంకటేశు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ సేని, జిల్లా పరిషత్ పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ప్రాథమిక పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు రామారావు కస్తూర్బా పాఠశాల యందు ప్రిన్సిపల్ లక్ష్మి, ఎంఆర్ సి భవనం వద్దా ఎంఈఓ గోపియా నాయక్, ఆదర్శ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి, జూనియర్ కళాశాల యందు చైతన్య, యువజన సంఘం ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఆర్.ఎం.పి వైద్యుల ఆధ్వర్యంలో, శాఖ గ్రంథాలయం వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*కట్టంగూర్, జనవరి 26, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రమైన కట్టంగూరులో తొలుత పోలీస్ స్టేషన్ వద్ద కట్టంగూర్ ఎస్.ఐ యం. రవీందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మండల ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ బి.శ్వేత, కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, కేజీబీవీలు ఎస్ఓ నీలాంబరి, కట్టంగూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్ జాతీయ జెండాలను ఆయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి పల్లి వెంకటమ్మ సాగర్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి, డిప్యూటీ తాహశీల్దార్ జే.సుకన్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, ఏపీఎం కస్పరాజు సైదులు, పార్టీ నాయకులు గడుసు శంకర్ రెడ్డి, గద్దపాటి దానయ్య, అయితగోని నరసింహగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు మర్రి రాజారత్నం, పోగుల చంద్రయ్య గౌడ్, పార్టీ నాయకులు మిట్టపల్లి, శివశంకర్, రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్, చెరుకు సైదులు, బుచ్చాల వెంకన్న గౌడ్, సోమగాని రామకృష్ణ గౌడ్, గోషిక అంజన్ కుమార్, ముత్యాల వెంకన్న గౌడ్, అయితగోని సైదులుగౌడ్, మద్దెల గణేష్, బొమ్మగాని మహేష్ గౌడ్, కొంపెల్లి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

మాజీ జడ్పీటిసి మాద యాదగిరి



**కట్టంగూర్, జనవరి 26, ప్రభాతవార్త** విద్యార్థులు విద్యతో పాటు ఆట పాటల్లో చక్కగా రాణిస్తూ తాము చదివిన పాఠశాలను, తాము నివసించే గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల యందు గణతంత్ర దినోత్సవాల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల అందజేసే కార్యక్రమానికి ఆయనకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాద యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో మంచిగా రానించి మంచి నైపుణ్యం సంపాదించాలన్నారు. తొలుత మండల విద్యాధికారి అంబటి అంజయ్య జెండా ఆవిష్కరణ చేయగా అనంతరం విద్యార్థిని విద్యార్థులతో సామరస్క ృతిగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొడిచేటి మంజుల, ఫిజికల్ డైరెక్టర్ విజయకుమార్, పాఠశాల ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నడిగూడెం కోటను సందర్శించిన జ్యుడీషియల్ మేజిస్ట్రేట్

**నడిగూడెం, జనవరి 26, ప్రభాతవార్త** గణతంత్ర దినోత్సవ సందర్భంగా కోదాడ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కె.భవ్య కుటుంబ సభ్యులతో నడిగూడెం కోటను సందర్శించారు.పింగళి వెంకయ్య జాతీయ పతాకం రూపొందించిన నేపద్యంలో కోటను సందర్శించి విషయాలను, కోట చరిత్రను అడిగి తెలుసుకున్నారు. కట్టడాలను పరిశీలించారు. జాతీయ పతాకం నడిగూడెం కోటలో రూపుదిద్దుకున్న నేపథ్యంలో కోటను సందర్శించి ఆసక్తిగా ఆమె పరిశీలించారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తా

## ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి



**మునగాల జనవరి 26 ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి అన్నారు. మండల పరిధిలోని తాడ్వాయి గ్రామాన్ని ఇందిరమ్మ పైలెట్ గ్రామాగా ఎంపిక చేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పత్రాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కంకణ బాధ్యులుగా పనిచేసి పథకాలు సమర్థవంతంగా అమలు జరిగేలా చూసుకోవలసిన బాధ్యత ఉందన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అందులో భాగంగా రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు పథకాలు అమలు జరుగుతున్నాయి అన్నారు. రైతు భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు, తాడువాయి రెవిన్యూ పరిధిలో 1037 మంది రైతులకు రైతు భరోసా పథకం ద్వారా ఈరోజే ఎకరానికి 12000 చొప్పున ఒక కోటి 55 లక్షల 34,382 రైతుల ఖాతాలలో జమ కానున్నట్లు తెలిపారు, 109 లబ్ధిదారులను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అర్హులుగా ప్రకటించారు, 243 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు చేశారు, 121 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో తాసిల్దార్ ఆంజనేయులు మండల ప్రత్యేక అధికారి శిరీష ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ డి ఎల్ పి ఓ యాదగిరి ఏడిఏ ఎల్లయ్య ఏవో బి రాజు ఏ ఈ ఓ .చిక్కుల. భవాని, ఏపీఓ శైలజ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పులు జైపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఎలక నరేందర్ రెడ్డి కాసర్ల. కోటేశ్వరరావు,కొలిశెట్టి బుచ్చిపాపయ్య ,వేనేపల్లి వీరబాబు మాతంగి బసవయ్య జిల్లేపల్లి వెంకటేశ్వర్లు సోమపొంగు.గోపి,కీత రమేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ



**నడిగూడెం, జనవరి 26, ప్రభాతవార్త** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని,ప్రజల సంక్షేమ పథకాలపై ఎలాంటి అపోహలు పెట్టుకోవదని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. జనవరి 26 న సంక్షేమ పథకాలు అమలకై పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండలంలోని కాగితా రామచంద్రపురం గ్రామంలో ఆదివారం జరిగిన సంక్షేమ పథకాల ప్రారంభ కార్యక్రమ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ తెలిపారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ సతీష్ కుమార్ తో కలసి అర్హులకు మంజూరు అయిన సంక్షేమ పథకాల పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ రామకృషా ్ణరెడ్డి, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్,ఎంపీఓ విజయలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజ్ , మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నలిని వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,దేవబత్తిని రమేష్ ప్రసాద్ మొక్క బిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి, శెట్టి సతీష్, వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి,పాలడుగు ప్రసాద్, రామిని విజయవర్ధన్ రెడ్డి,నాగిరెడ్డి లింగారెడ్డి, బంధారపు మల్లికార్జున్, గుర్రం నీలీమాగాంధీ, గడ్డం మల్లేష్ యాదవ్,గుజ్జ ఆంజి, పల్లా వెంకటరెడ్డి,పాతకోట్ల నాగేశ్వరరావు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*మునగాల జనవరి 26 ప్రభాతవార్త*

గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 76 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు విద్యాసంస్థలు తదితర ప్రైవేట్ కార్యాలయాల్లో పార్టీ కార్యాలయల ముందు మువ్వన్న జెండాలను ఎగరవేయడం జరిగింది. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో కార్యాలయంలో రమేష్ దీన్ దయాల్ ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్యాలయంలో బి రాజు విద్యుత్ కార్యాలయంలో ఏ ఈ వికాస్ గ్రామపంచాయతీ కార్యాలయం లో కార్యదర్శి చంద్రశేఖర్ గ్రంథాలయంలో దేవబత్తిని. లలితాదేవి సిఐ కార్యాలయంలో సిఐ రామకృష్ణారెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదర్శ పాఠశాలలో



బి.సైదయ్య గౌడ్ న్యూ ప్రజ్ఞా హైస్కూల్లో కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల పార్టీ అధ్యక్షుడు కొప్పులు జైపాల్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

*కోదాడ, జనవరి 26, ప్రభాతవార్త:*

68వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో విద్యాసంస్థలలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. స్థానిక శాసన సభ్యురాలు నలమాల పద్మావతి రెడ్డి మార్కెట్ కమిటీ కార్యాలయం, క్యాంపు కార్యాలయం తో సహా పలు కార్యాలయాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమా దేవి ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వాజిద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్రరావు లు జెండా ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలికేట్ చింతకుంట లక్ష్మారెడ్డి గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా ఉత్తమ ప్రతిభ అవార్డులు అందుకున్న అనంతగిరి ఎమ్మార్వో, ఎంపీడీవో

**అనంతగిరి జనవరి 26 ప్రభాత వార్త:** 76వ గణతంత్ర దినోత్సవ పురస్కారంలో భాగంగా విధుల నిర్వహణలో 202425 సంవత్సరంలో అందించిన విశిష్ట సేవలకు గానూ అనంతగిరి తహసిల్దార్ హిమబిందు, ఎంపీడీవో షేక్ సుష్మ లు జిల్లా ఉత్తమ పురస్కా రాన్ని జిల్లా కలెక్టర్ తేజావత్ నందా లాల్ చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు వారికి అభినందనలు తెలిపారు.






# సంక్షేమ పథకాలు అమలు ప్రారంభం

*కోదాడ, జనవరి 26, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు సంబంధించిన పలు సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఆదివారం ప్రారంభ మయ్యాయి మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు గ్రామంలో 98 మందికి రైతుబంధు 138 మందికి రైతు ఆత్మీయ భరోసా 164 మందికి రేషన్ కార్డులను 269 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అధికారులు అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*నడిగూడెం, జనవరి 26, ప్రభాతవార్త*



మండలంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో, గ్రామ పంచాయతీ లలో జాతీయ జెండాలను ఎగురవేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. తాసిల్దార్ కార్యాలయంలో డి ఏ ఓ రామకృష్ణారెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డాక్టర్ విద్యాసాగర్, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎస్సై అజయ్ కుమార్, ఎంఈఓ ఉపేందర్ రావు, కళాశాల ప్రిన్సిపల్ విజయ నాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చింతలపాటి వాణి, ట్రాన్స్కో ఏఈ సైదులు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కరుణ, మల్లయ్య, పశువైద్యాధికారి అఖిల, గ్రంథాలయ అధికారి సర్వయ్య, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ తమ కార్యాలయంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. మండలంలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి.

# మండలంలో ప్రజాపాలన సంక్షేమ పథకాలు ప్రారంభం

**అనంతగిరి జనవరి 26 ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డుల నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ హిమబిందు,ఎంపీడీవో షేక్ సుష్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా పైలెట్ గ్రామంగా ఎంచుకున్న మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలకు అర్హులైన వారికి హామీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించడంతోపాటు ఎంపిక చేసిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోనా, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ప్రొసీడింగ్ అందజేయడం సంతోషంగా ఉందన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల లబ్ధి కోసం ఎప్పుడైనా అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చు అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఏఓ సతీష్,ఎపివో శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పిసిసి డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, బుర్ర నర్సిరెడ్డి, బానోతు బాబు నాయక్, ముత్తినేని కోటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య,గుర్రం వెంకటరెడ్డి,నాగుల్ మీరా,కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బీబీనగర్ జనవరి 26, ప్రభాతవార్త

: 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీధర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు రావమల్ల శ్రీనివాస్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, గడ్డం బాలకృష్ణ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, కాసుల రఘునందన్ గౌడ్, ఎండి అక్బర్, పంజాల ప్రవీణ్ గౌడ్, అజయ్ గౌడ్, కార్యాలయ పర్యవేక్షకులు హరి శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అడ్డగూడూరు, జనవరి 26, ప్రభాతవార్త:

మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో కార్యాలయంలో శంకరయ్య, పోలీసస్టేషన్‌లో ఎస్ఐ నాగరాజు, ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్యాధికారి భరత్, సింగిల్ ఉండు కార్యాలయం ఎదుట చైర్మన్ నిరంజన్ రెడ్డి, రైతు వేదికలలో ఏవో పాండురంగ చారి, బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీ కార్యాలయలో పార్టీల మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, లింగయ్య యాదవ్, సైదులు యాదవ్ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి జాతీయ వందనం చేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ కారా ్యలయ ాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు.



## మత్స్యగిరి నరసింహస్వామి దర్శించుకున్న ఎంపీ చామల

వలిగొండ జనవరి 26 ప్రభాతవార్త :

మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామిని ఆదివారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చా మల.కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనం చేసి స్వామివారి మెమెంటోని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కొమ్మిరెడ్డి నరేష్ రెడ్డి, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

వలిగొండ జనవరి 26 ప్రభాతవార్త:



76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వాడవాడలా ఎగిసిన మువ్వన్నెల జెండా. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో వివిధ పార్టీ కార్యాలయాల్లో, గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై యుగంధర్ గౌడ్ పతాకావిష్కరణ చేశారు

## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

బీబీనగర్ జనవరి 26, ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తెలంగాణ ఉద్యమ నాయకులు దివంగత జిట్టా బాలకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య, మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్, పంచాయతీ కార్యదర్శి అలివేలు, మాజీ ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, కడెం సాయిలు, మాజీ వార్డ్ సభ్యులు వాకిటి సత్యనారాయణ రెడ్డి, కడెం పాండురంగం, దేశం శ్రీకాంత్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ రాజ మల్లేష్, దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు తదితరులు ఉన్నారు.



## లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల పంపిణీ

బీబీనగర్ జనవరి 26, ప్రభాతవార్త:



మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు. గ్రామంలో 54 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు 32 మందికి రేషన్ కార్డులు 24 మందికి ఆత్మీయ భరోసా పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుభాషిని, ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్రీధర్, వ్యవసాయ అధికారి పద్మ, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేత

అడ్డగూడూరు, జనవరి 26, ప్రభాతవార్త:



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించి ప్రొసిడింగ్ పత్రాలను అధికారులు అంద జేశారు. ఆదివారం మం డల ంల ోని మానాయికుంట గ్రామంలో సంక్షేమ పథకాలను మండలఅధికారులు ప్రారం భించారు.. ప్రజాపాలనలో భాగంగా నూతన రేషన్ కార్డులకు 120 దరఖాస్తులు రాగా, 103 మందిని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 19 కుటుంబాలు దరఖాస్తు చేసుకోగా 16 కుటుంబాలను, ఇందిరమ్మ ఇళ్లకు 307 దరఖాస్తు చేసుకోగా 83 మంది అర్హులుగా, రైతు భరోసకు 490 రైతుల దరఖాస్తు చేసుకోగా 480 రైతులను అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి, గ్రామసభలు నిర్వహించి అర్హులను గుర్తించి ప్రొసిడింగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కృష్ణ, ఎంపీడీవో శంకరయ్య, తహసిల్దార్ శంకరయ్య, ఏవో పాండురంగ చారి, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

భువనగిరి వార్త



## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

బీబీనగర్ జనవరి 26, ప్రభాతవార్త



:మండలంలోని రాయరావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అంగన్వాడి చిన్నారులకు సుధాకర్ అన్న ట్రస్ట్ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్యాగులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలి

బీబీనగర్ జనవరి 26, ప్రభాతవార్త:



మండలంలోని చిన్న రావులపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్ వేగువేరా యూత్ ఆధ్వర్యంలో జరిగే క్రికెట్ పోటీలను బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాటి తరుణ్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పట్టుదలకు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ మామిండ్ల భారత్, పబ్బతి రాంప్రసాద్, పబ్బతి సంతోష్, మాజీ సర్పంచ్ బక్కన్న దేవదాస్, కాసుల రామాంజనేయులు, కాసుల సురేష్, బొమ్మగాని విశ్వనాథ్, అంబివు బాలరాజ్, కొమిరి శ్రీకాంత్, బెజవాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటించడం హర్షనీయం

రామన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగకు దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షనీయమని ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు నకిరేకంటి రవీందర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాల పాటు ఆయన చేసిన సామాజిక ఉద్యమాలకు అరుదైన గౌరవం దక్కిందన్నారు. కృష్ణమాదిగ, మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకుని ఎస్సీ ఎబిసిడీ వర్గీకరణకోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించారన్నారు. మాదిగ దండోరా ఉద్యమంతో కృష్ణమాదిగ అనతి కాలంలో మాదిగలకు ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచారు. మాదిగ దండోరా ఉద్యమాన్ని ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపింపజేశారన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

అడ్డగూడూరు, జనవరి 26 ప్రభాతవార్త:

పట్టణ కేంద్రానికి చెందిన బీసు యాదగిరి అనారోగ్య సమస్యతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తంగా ముఖ్యమంత్రి సహాయనిది మంజూరైన రూ. 21వేల చెక్కును ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్ బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో చిరంజీవి, జోజి, విద్యాసాగర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క అర్హునికి సంక్షేమ పథకాలు అందిస్తాం

ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

**మునుగోడు జనవరి 26 ప్రభాత వార్త** ప్రతి ఒక్క అర్హునికి సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రభుత్వ ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు అమలు కార్యక్రమం ఆదివారం మండలం లోని గుండ్లోరి గూడెం గ్రామపంచాయితీ లో ప్రజ పాలనలో భాగంగా ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నాగులు సంక్షేమ పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు నేరుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అంచెలంచెలుగా ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వంలోకి ఇచ్చిన వెంటనే మూడు సంక్షేమ పథకాలను అమలు చేసి ఇప్పుడు మిగతా సంక్షేమ పథకాలను గ్రామసభల ద్వారా ఎంపిక చేసి ప్రతి ఒక్క అర్హునికి అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈరోజు నాలుగు సంక్షేమ పథకాలు



ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజు నేరుగా లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ జాబితాలో ఎవరిదైన పేరు రాకుంటే నేరుగా రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే అధికారులు పర్యవేక్షించి అమలు చేయడం జరుగు తుందన్నారు. రేషన్ కార్డులది నిరంతర ప్రక్రియని జాబితాలో లేని ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకుంటే అర్హులను గుర్తించి వారికి కూడా విడతల వారీగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు అమలులో అర్హులను గుర్తించడం జరిగిందని ఇంకెవరైనా అర్హులు జాబితాలో మిస్ అయితే తిరిగి దరఖాస్తు చేసు కోవాలన్నారు. ఇప్పుడు రాకుంటే మరెప్పుడు రాదని అపోహకు పోకుండా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు భరోసా లో కేవలం గుట్టలు, వెంచర్లు చేసిన భూమిని మాత్రమే తొలగించ బడిందని, వ్యవసాయ నికి యోగ్యత ఉన్న అన్నిటికి రైతు భరోసా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఒ వెంకయ్య ,ఎంపీడీవో శాంత కుమారి,తహశీల్దార్ నరేందర్, డిప్యూటీ తహశీల్దార్ నరేష్, ఎంపీఒ స్వరూప రాణి,వ్యవసాయ శాఖ అధికారి పద్మజ, పశువైద్య అధికారి వెంకన్న, ఏపిఒ నాగయ్య,పంచాయితీ కార్యదర్శి పుష్ప,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, నాయకులు జాజుల అంజయ్య గౌడ్, జాల వెంకన్న, మిర్యాల వెంకన్న, దోటి నారాయణ,పాల్వాయి చెన్నారెడ్డి, వేం రెడ్డి జితేందర్ రెడ్డి,మేకల మల్లయ్య,బోల్లం వెంకన్న, ఆరేళ్ళ సైదులు,జంగిలి నాగరాజు, జంగిలి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు




## ప్రజా పాలనలో మంజూరు అయిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ

ఉడతలు పల్లి గ్రామ ప్రజలు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**చండూరు రూరల్ ప్రభాత వార్త** ప్రజాపాలన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం ఆదివారం మండలంలోని ఉడతలపల్లి గ్రామంలో మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకార మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చి , ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ప్రజా పాలన లక్ష్యం అని అన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు 193 , రైతు భరోసా 919 , రేషన్ కార్డులు 44 , రేషన్ కార్డులో అదనంగా పేర్ల నమోదు 163 , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12 లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఉడతల పెల్లి గ్రామ ప్రజలు మండలంలోని ఉడతలపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పత్రాలు మందులు చేసినందుకు గ్రామ ప్రజలు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీదేవి, తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో రామిరెడ్డి, మాజీ ఎంపిటిసి పోలు వెంకటరెడ్డి, ఎండి సుజావుద్దీన్, సాపిడి రాములు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పత్రాలు పంపిణి

మర్రిగూడ,జనవరి26,ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఆదివారం మర్రిగూడ మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన కొట్టాల గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వేణుగోపాల్,డిప్యూటి తహసీల్దార్ తారకరామన్, ఎంపిడివో జిని మున్నయ్య, ఎంపివో రవికుమార్, సయ్యద్ నబి, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్‌రావు,మాజి సర్పంచ్ గంట కవిత యాదయ్య,మర్రిగూడ మండల పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజి జెడ్పీటిసి మేతరి యాదయ్య,మహిళా నాయకురాలు మెండు దీపికారెడ్డి,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన

మర్రిగూడ,జనవరి26,ప్రభాతవార్త:



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యరగండ్ల పల్లిలో భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు రాజ్యాంగంలోని హక్కులు, విధులు, ఆదేశిక సూత్రాలు,ఓటు విలువలపై బొమ్మలు గీయడం జరిగింది.ఈ కార్య క్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి ప్రారంభించి భారత రాజ్యాంగం రాయడానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని, రాజ్యాంగం యొక్క గొప్పదనం తెలుసుకోవాల్సిన అవసరం నేటి సమాజానికి ఎంతో ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు శ్రీనివాసరావు, జీవన్, శ్రీనివాస్‌రెడ్డి, పెంటవతి, వాసుదేవరావు, మూర్తి, ఉదయశ్రీ, జ్యోతి,నరేష్,దివ్య, గ్రామపెద్దలు హరిబాబు, యూత్ సభ్యులు వెంకటయ్య, సంతోష్, వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి సంక్షేమం అభివృద్ధే మా ధ్యేయం

ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న ప్రజా పాలన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల మరియు రేషన్ కార్డుల పథకాలను ఆదివారం మండల కేంద్రంలోని చెన్నమనేనిపల్లి గ్రామంలో ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పనిచేసిన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తా మన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందని, విత్తనాలు, సాగు పద్ధతుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహాయం చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రాధాన్యత నిరాశ్రయులకు నాణ్యమైన గృహాలు అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం రూపొందించబడిందని, ఇది లక్షలాది మంది పేద ప్రజలకు కొత్త ఆశలు పుట్టించిన పథకమని పేర్కొన్నారు.రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత రేషన్ కార్డులు పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమైన ఆహార భద్రత పథకమని, ప్రతి పేద కుటుంబానికి ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలు, బడుగు వర్గాల సంక్షేమానికి నిబద్ధతతో పని చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు సామాజిక సమానత్వాన్ని పెంచాయని, ప్రతి పేద వ్యక్తి అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు వీలుగా ఈ పథకాలు రూపుదిద్దుకున్నాయని అన్నారు.ప్రజలు అందరితో కలిసి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓరమణా రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి,ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, తహసీల్దార్ ఎండి అన్వర్ హుస్సేన్,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,మాజి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు,మాజి జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి,మైనంపాటి వెంకట్ రెడ్డి అశ్విన్ రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, గుడి తండా మాజీ సర్పంచ్ రమావత్ మధు నాయక్, మంగ్యా నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జామే మజీద్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

చండూరు ప్రభాతవార్త



చండూర్ పట్టణ కేంద్రంలో గల జామే మజీద్. లో ఆదివారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు. నిర్వహించారు.. జెండా ఆవిష్కరణ మత గురువు ముజాహిద్ జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు , చండూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ , నాయకులు దోటి వెంకటేష్ యాదవ్, నల్లగంటి మల్లేష్, పున్న దర్శేందర్, భూతరాజు వేణు,గండూరి జనార్దన్, మాస కృష్ణ, బెల్లంకొండ శేఖర్,మారయ్య,ఇరిగి. వెంకటేషం, శ్రీను, విష్ణు, ముస్లిం మత పెద్దలు ఖమురు మహమ్మద్ అలీ, జిన్నా, ముజ్జు , ఖలీల్, వహీద్, జావీద్, రహీం బాబా, ఎజస్,రఫీ,జన్ను,ఉమర్,జానిపాషా,వహీద్, నజీర్, జాని, నయీమ్,ఇమ్రాన్,తదితరులు పాల్గొన్నారు

## మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్రిగూడ,జనవరి26,ప్రభాతవార్త:** మండలంలోని ఖుదాబక్షపల్లి గ్రామానికి చెందిన సిరిపంగి లక్ష్మయ్య(30) ఇటీవల అకాల మరణానికి గురయ్యాడు. ఆయనతోపాటు చదువుకున్న తన చిన్ననాటి స్నేహితులు లక్ష్మయ్య కుటుంబానికి రూ.41,500లు ఆర్థిక సహాయం చేసి దాతృత్వాన్ని చాటారు. లక్ష్మయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు రమేష్,రాములు,రాజు, రహీమ, సంతోష, రాణి, యాదయ్య,గిరి, నరేష్‌లు పాల్గొని లక్ష్మయ్య కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పేదవాడి కళ్ళలో ఆనందం చూడడమే నాలక్ష్యం

### ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 26** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో ప్రారంభించి, అనంతరం లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని దానికి నిదర్శనమే పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం మెన్న వచ్చి చెప్పా నేడు సెలక్షన్ లెటర్ ఇసున్నాంగణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పథకాలను ప్రారంభించుకోవడం చాల సంతోషంగా ఉంది.. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం.. ఈ కార్యక్రమం మండలంలోని ఒక్క గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం తీసుకుంది, అందులే భాగంగా నెల్లిబండ గ్రామాని ఎంపిక చేశాం.. ఇండ్లు లేని వారికి ప్రతి ఒక్కరికి అందిస్తాం పేద వారి కండ్లలో ఆనందం చూడడమే లక్ష్యం ఆనాడు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఇండ్లు ఇచ్చారు, నేడు రేవంత్ రెడ్డి



ఇండ్లలను ఇస్తున్నారు వారికి ధన్యవాదాలు.. ఈ గ్రామ లింగమంతుల స్వామి వారి ఆశీస్సులు అందరికి ఉండాలి.. ఈ పథకాలు అందుకుటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూజల శంబయ మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ ఎమ్మార్వో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ వ్యవసాయ అధికారి మహమ్మద్. జాన్మియా ఏపీ ఓ రమణయ్య పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు చామల శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## నకిరేకల్ మండల కేంద్రం,మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 26*



నకిరేకల్ మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు గణతంత్ర దినోత్సవ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని పన్నాల గూడెంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వేడుక హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం వీరేశం మరియు నకిరేకల్ నియోజకవర్గ హెడ్ క్వార్టర్ ఎండిఓ ఆఫీసు ఎమ్మార్వో ఆఫీస్ మున్సిపల్ కార్యాలయం పోలీస్ స్టేషన్ గవర్నమెంట్ హాస్పిటల్ లారీ ఆఫీస్ పిఎసిఎస్ కార్యాలయం ఫైర్ స్టేషన్ ఉద్దీపన స్కూల్ జడ్పీ హైస్కూల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ గణతంత్ర రాజ్యాంగ ఏర్పడి 76 సంవత్సరాలు అవుతుంది గణతంత్ర ఉద్దేశానికి మహనీయులు గాంధీ గారు మొదట ఈ దేశానికి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ భారత రాజ్యాంగాన్ని రాసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి స్ఫూర్తితో ని ఈ దేశాన్ని గ అనేక సంస్కరణలు తీసుకువచ్చిన నెహ్రూ 1986లో నూతన ఆర్థిక విధానాన్ని తీసుకువచ్చిన రాజీవ్ గాంధీ వారి తర్వాత ఈ దేశ ఆర్థిక స్థితిగతులు మార్చిన మన్మోహన్ సింగ్ స్ఫూర్తితో రాజశేఖర్ రెడ్డి నేడు రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యములో ఇందిరమ్మ పాలన కావాలని రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన తరువాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ తెలంగాణ రైతు సంక్షేమం రాష్ట్రంగా ఇది రైతు ప్రభుత్వం గా బడుగు బలహీన వర్గాల ప్రభుత్వంగా ముందుకు తీసుకుపోతాం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ సీనియర్ నాయకులు పూజలశంబయ ఎంపీడీవో ఎమ్మార్వో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య ఏపీఓ రమణయ్య చామల శ్రీనివాస్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బహుమతులు అందజేత

*చిట్యాల రూరల్, జనవరి 26, ప్రభాతవార్త :*

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆగ్రామానికి చెందిన మహమ్మద్ బియ్యమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు మహమ్మద్ జహంగీర్ ఫాతిమా దంపతులు ఆదివారం ఆ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని రూ. 15వేల విలువైన బహుమతులు, భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలోని బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు ఒకటో వార్డులోని తన స్వగృహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ ప్రజలకు, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్యం కోసం మన



జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్, హెచ్ఎం అశోక్ రెడ్డి, మహమ్మద్ షాహేద్, జాహేద్, ఆసీఫ్, అమాన్, అజీమ్, ఫరామ్, మామిడి అశోక్, రాములు, రామకృష్ణ, యాదయ్య, హనుమంత్, శ్రీహరి, చంద్రయ్య, సన్నీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు

**చింతపల్లి,జనవరి26,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తామని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల పరిధిలోని నెల్వాలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా,ఇదిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే బాలు నాయక్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. భూమిలేని నిరుపేద కూలీలకు ఉపాధిపథకంలో 20రోజులపాటు పని చేసినవారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,ఆత్మీయ భరోసా పథకాలను నిజమైన అర్హులకు అందించడం గర్వంగా ఉందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలని,ఇంకా ఎవరైనా మిగిలిపోయిన,పేర్లు జాబితాలో లేకున్నా నమోదు చేసుకోవచ్చున్నారు. దేవరకొండ ప్రాంతం నుండి ఒకప్పుడు వలసలు వెళ్లేవారని, ఇప్పుడు



పాలమూరు ,రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా దేవరకొండ ప్రాంతం సస్యశ్యామలంగా మారిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,ఆర్డీవో రమణారెడ్డి,నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపిపి భవాని పవన్‌కుమార్,మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణం, మాజి సర్పంచ్ గున్రెడ్డి శ్రీనివాస్,గోవర్ధన్,శ్రీనివాస్‌యాదవ్,అధికారులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*చిట్యాల, జనవరి 26, ప్రభాతవార్త*



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కృష్ణ నాయక్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో విజయ లక్ష్మి, పోలీస్ స్టేషన్లో సీఐ నాగరాజు, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ వీరేందర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వాసా విద్యాసాగర్, స్థానిక కనకదుర్గ దేవాలయం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, నేతాజీ యువజన సంఘం, టైలర్ అసోసియేషన్, వివిధ బ్యాంకులు, వివిధ యువజన సంఘాల బాధ్యులు జెండాను ఎగరవేశారు.

## శ్రీ భవాని కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక

*చిట్యాల, జనవరి 26, ప్రభాతవార్త*



చిట్యాల మున్సిపాలిటీలో శ్రీ భవాని కుమ్మర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులు కంభంపాటి నరసింహా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా అరూరి సత్తయ్య, గౌరవ అధ్యక్షునిగా తాడూరి చంద్రం, ప్రధాన కార్యదర్శిగా రాధారపు గిరి, కోశాధికారిగా ఖమ్మంపాటి మల్లేష్, ఉపాధ్యక్షులుగా ఉట్కూరి బాలకృష్ణ, కంభంపాటి సతీష్ సహాయ కార్యదర్శులుగా ఖమ్మంపాటి వెంకన్న, సిలువేరు రాజు లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ బిక్షం, రాదారపు సత్తయ్య, రాధారపు వెంకన్న, బెక్కంటి సత్తయ్య, అరూరి నరసింహ, గుడిమెట్ల రాదయ్య, కొలను చెల్మి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల రూరల్, జనవరి 26, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన నందిపాటి లింగస్వామి ఇటీవల ప్రమాదంలో కాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆయనను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వలిగొండ రామచంద్రం రూ. 5వేలు నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెరిక సైదులు, ప్రధానకార్యదర్శి సురేష్, మండలం నాయకులు పెర్క సైదులు, మాజీ సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డుసభ్యుడు హెచ్ స్వామి, బీఆర్ఎస్వీ నాయకులు గంధం రవి, పొలిమేర నవీన్, పెరిక రవి, కట్టెల నవీన్, కట్టెల పవన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లా గుండ్లపల్లి లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రారంభం

## రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ,నల్గొండ జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్



*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 26*

రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఈ 4 పథకాల అమలులో భాగంగా ఆమె నల్గొండ జిల్లా ,నల్గొండ మండలం ,గుండ్లపల్లి గ్రామంలో ఈ 4 పథకాల కింద లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వు లను అందజేశారు.( 115) మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు ఉత్తర్వులను అందజేయగా, (90) మందికి రేషన్ కార్డులు ,ఆత్మీయ భరోసా కింద( 12) మందికి, అలాగే రైతు భరోసా కింద (652 )మంది రైతులకు లబ్ధిని చేకూర్చే పత్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నోడల్ అధికారి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం రోజున ఆదివారం అత్యంత అట్టహాసంగా పై నాలుగు పథకాలను అన్ని జిల్లాలలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ పథకాల కింద లబ్ధి రానివారు బాధ పడాల్సిన అవసరం లేదని, ఈ అన్ని పథకాలు నిరంతరం కొనసాగుతాయని, వీటికి ఎలాంటి ఆఖరి తేదీ అన్నది లేదని తెలిపారు. గుండ్లపల్లి గ్రామంలో ఇండ్లు మంజూరు చేసిన 115 మంది లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని, 6 నెలల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి గృహప్రవేశాలకు వస్తామని అన్నారు .అలాగే నిరుపేదలు, కార్డు లేనివారికి 90 మందికి గుండ్లపల్లిలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, వారందరికీ ప్రతినెల ప్రభుత్వం రేషన్ అందిస్తుందని తెలిపారు. 2023 24 సంవత్సరంలో ఉపాధి హామీ జాబు కార్డు కలిగి ఉండి నెలకు కనీసం 20 రోజులు పని చేసిన 12 మందికి గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఒక్కో విడత 6000 చొప్పున 12 వేల రూపాయలను వ్యవసాయ కూలీలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతున్నదని ఆమె వెల్లడించారు. రైతు భరోసా లో భాగంగా 652 మంది రైతులకు సంవత్సరానికి 12000 చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ,రేపటి నుండే వారి వారి అకౌంట్లో డబ్బులు జమవు తాయని , ఈ మొత్తం తో రైతులు వారి వ్యవసాయ కార్యక్రమాలకు వినియోగించు కోవచ్చని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను గుండ్లపల్లి లో పండగ వాతావరణం లో నిర్వహించిన ఈ కార్యక్రమాలను ప్రారంభానికి రావడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం కలిగినప్పుడే పండగని అన్నారు .ఇలాంటి పండుగ వాతావరణం గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్రవ్యాప్తంగా కలిగిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కింద నిరుపేదలకు లబ్ధి కలిగించడం సంతోషమని తెలిపారు .గుండ్లపల్లి గ్రామంలో అత్యంత నిరుపేదలు, వెనుకబడిన వారు ఉన్నందున ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో భాగంగా 115 మందికి ఇండ్లు, 90 మందికి రేషన్ కార్డులు ,652 మందికి రైతు భరోసా, 12 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద మంజూరి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆమె వెల్లడించారు .ఇవి నిరంతర ప్రక్రియ అని ,కొనసాగుతాయని, రానివారు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని తెలిపారు .అన్ని పథకాలు ఎలాంటి వ్యత్యాసం లేకుండా, పక్షపాతం లేకుండా స్యాచురేషన్ పద్ధతిలో అందిస్తున్నామని తెలిపారు. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి విడుతన ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అనంతరం తక్కిన వారికి కూడా మంజూరు చేస్తామని ఆమె వెల్లడించారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కోసిగి మండలం చంద్రవంచ లో ప్రారంభించిన నాలుగు పథకాల ప్రారంభ కార్య క్రమాలను ఆన్లైన్ ద్వారా ప్రజలు తిలకించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఏ శేఖర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

# ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు

### పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 26**

76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఇచ్చిన సందేశంలో ఆమె మాట్లాడుతూ నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాలోని శాసనసభ్యులు ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలందరి సహకారంతో జిల్లా అభివృద్ధి చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సందర్భంగా వివిధ శాఖల వారి అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలను ప్రదర్శించడం జరిగింది. అంతేకాక పాఠశాల విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వివిధ స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పథకం ఆవిష్కరించారు మనందరికీ పండుగ రోజు ప్రపంచంలో గొప్ప సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సారథ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది భారతదేశ స్వతంత్రం కోసం పోరాటం సాగించిన అమరవీరులకు భారత రాజ్యాంగ రూపొందించిన రాజ్యాంగ వేత్తలకు ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను తెలంగాణ రాష్ట్రం అవతరించి పదిన్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న రాష్ట్ర ప్రజలు బంగారు భవిష్యత్తు కొరకు అనేక సంక్షేమ పథకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయుచున్నది ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రగతిని మీకు తెలియజేయడం సంతోషిస్తున్నాము తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే జరిగింది వెనుకబడిన తరగతులు మరియు ఇతర బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి మరియు రాజకీయ అవకాశాలను మెరుగుపరడానికి అవసరమైన ప్రణాళిక తయారు చేయుటకు మరియు వాటి అమలు చేయడం సర్వే ఉద్దేశం ప్రజలు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిర ఇండ్లు ఈ నాలుగు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందిరైతు భరోసా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ మొదటి ప్రాధాన్యతగా గుర్తిస్తూ వ్యవసాయ అభివృద్ధిలో భాగంగా రైతు భరోసా సహాయాన్ని సంవత్సరానికి ఎకరానికి 10000 నుండి 12 వేల రూపాయలు పెంచుతూ జిల్లాలో ఇప్పటివరకు 11 లక్షల 90 వేల 896 ఎకరాలకు భూమిని వ్యవసాయ యోగ్యమైన భూమిగా గుర్తించడం జరిగింది కొత్త రేషన్ కార్డులు రేషన్ కార్డు లేని నిరుపేదలకు గుర్తించి కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు మరియు అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి అర్హులందరిని అదనపు కుటుంబ సభ్యులుగా చేర్చడంతో పాటు కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుంది మహాలక్ష్మి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి 48 గంటలలో రాష్ట్రంలో మహిళలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించి ఇప్పటివరకు జిల్లాలో మూడు కోట్ల 75 లక్షలు ఉచిత ప్రయాణాలను మహిళలకు 165 కోట్ల 9 లక్షల రూపాయలు లబ్ధి చేకూరింది రైతు బీమా పథకం రైతు బీమా పథకం ద్వారా ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 471 మందికి రైతులకు సంబంధించిన వారి నామాలకు 23 కోట్ల 55 లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది. 20 24. 25 సంవత్సరములు జీవిత బీమాకు రెండు లక్షల 98 వేల 13 మంది రైతులకు గాను నూట ఒక కోట్ల 35 లక్షల రూపాయలు ప్రీమియం చెల్లించినైనది రోడ్లు మరియు భవనాలు జిల్లాలో రహదారులను సింగల్ లైన్ నుండి డబుల్ లైన్ మరియు డబుల్ లైన్ నుండి నాలుగు వరుసల రహదారులు మార్చుటకు 870 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. నల్గొండ పట్టణంలో లతీఫ్ సాహెబ్ గుట్ట బ్రహ్మంగారిమఠం శివాలయం గుట్ట ఘాట్ రోడ్ల నిర్మాణానికి 140 కోట్ల రూపాయలు మంజూరు పనులు టెండర్ దశలో ఉన్నదిఆహార భద్రత కార్డులు మరియు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం రైతుకు మద్దతు ధర చెల్లించడం కు జిల్లాలో వానకాలం 20 24 మరియు 25 పంట కాలములో 346 దాన్యం సేకరణ కేంద్రాల ద్వారా 23 20 చెల్లించి 2 లక్షల 74 వేల 346 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలో 636 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల ద్వారా పైకం జమ చేయడం జరిగింది




# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

### ప్రతి గ్రామంలో నిజమైన లబ్ధిదారుల ఎంపిక
### సంక్షేమాన్ని విస్మరించిన టిఆర్ఎస్ ప్రభుత్వం
### నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



**కట్టంగూర్, జనవరి 26, ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అందజేయడమే లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని భాస్కర్లబావి గ్రామంలో ప్రజాపాలన పథకాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రజాపాలన సంక్షేమ పథకాలు అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ప్రజాపాలన పథకాల ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులకు సంబంధించిన పత్రాలను రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుం దన్నారు. ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా పగడ్బందీగా అధికారులు లబ్ధిదారుల ఎంపిక జాబితాను తయారు చేశారని తెలిపారు. గత ప్రభుత్వ పరిపాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ ఒక్క పేదవానికి కూడా అందించలేదని విమ ర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ తమ ప్రజా ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే వీరేశం వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జెడి కోటేశ్వం రావు, మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మసాగర్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండారు కృష్ణ, గుండు పరమేష్ గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ చెవుగోని సాయిలు, మాజీ ఎంపీటీసీ పాలడుగు బాబు, మాజీ సర్పంచ్ పులిగిల్ల అంజయ్య, మండల వ్యవసాయ అధికారి వై.గిరి ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, ఏపీఓ రాం మోహన్, కేశవులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి సిబ్బంది, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 26** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందికి, జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో యస్. బి డి.ఎస్పి రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, డిసియర్బి డీఎస్పీ సైదా, డిటీసీ డీఎస్పీ విఠల్ రెడ్డి,ఏ.ఓ శ్రీనివాస్,సిఐలు రాఘవరావు,రాజశేఖర్ రెడ్డి, శివ శంకర్,శ్రీను నాయక్, మహాలక్ష్మయ్య, ఆర్.ఐలు సంతోష్,శ్రీనివాస్, సూరప్పా నాయుడు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య ,ఐటీ, డిసి ఆర్బి, ఎస్బి, విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు

**నేరేడుచర్ల జనవరి 26 (ప్రభాతవార్త)**

గణతంత్ర దినోత్సవ సంబరాలు ను ఆదివారం నేరేడుచర్ల పట్టణము మండలంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించగా రెపరెపలాడాయి. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురగి సైదులు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రవీందర్ , వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి సన్నీ, మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి జావేద్, బిజెపి కార్యాలయంలో రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతా రెడ్డి , వాసవీ, వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు యూగా శ్రీనివాసరావు, అంజలి, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అలక సైదిరెడ్డి, కొణతం సీతారాం రెడ్డి, ప్రగతి విద్యాలయాల్లో కొప్పుల భాస్కర్ రెడ్డి, పినాకిల్ పాఠశాలలో



ప్రిన్సిపల్ షేక్ మదార్ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో దేవరశెట్టి సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బట్టు మధు లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం విజయలక్ష్మి, వైస్ చైర్మన్ తల సురేష్ రెడ్డి, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు, పట్టణ బిజెపి అధ్యక్షుడు పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## చిట్ట చివరి లబ్దిదారుడి వరకు పథకాల పంపిణీ

**నేరేడుచర్ల జనవరి 26 (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చిట్టచివరి లబ్దిదారుడి వరకు పంపిణీ చేస్తామని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని నేరేడుచర్ల మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్ అన్నారు, ఆయన ఆదివారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించడానికి అభ్యున్నతికి కృషి చేస్తుందని పేర్కొన్నారు, జాబితాలో పేరు రాని లబ్దిదారులు నిరాశకు గురి కావద్దని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు, , ఫీల్డ్ అసిస్టెంట్ నాగుపై పలువురు ఫిర్యాదు చేయగా ఆయనను వేదిక పైకి పిలిచి వివరణ తీసుకొని ఆయనపై మండల స్థాయి అధికారులు విచారణ జరిపి చర్య తీసుకుంటారని హామీ ఇచ్చారు, గ్రామంలో 310 మందికి రేషన్ కార్డులు, 336 మందికి ఇందిర ఇండ్లు, 103 మందికి ఇందిరమ్మ భరోసా, 2593 మందికి రైతు భరోసా మంజూరు మంజూరు కాగా నాలుగు పథకాలను ప్రారంభించి పంపిణీ చేసి మిగిలిన వారిని స్థానిక గ్రామపంచాయతీలో అధికారులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు ఈ సమావేశంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ , తహసిల్దార్ సురగి సైదులు, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జావేద్, ఎస్స్ ఐ రవీందర్, చిల్లపల్లి సహకార సంఘం చైర్మన్ వెంకటరమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య, డిప్యూటీ తాసిల్దార్ మోనిక, ఆర్ ఐ నరసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ల రామారావ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శీను, సహకార సంఘం డైరెక్టర్లు పాతూరు శ్రీనివాసరావు, పిచ్చమ్మ , సైదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోదాల సైదులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## స్వల్ప సమయంలో అధిక అభివృద్ధి పనులు

**నేరేడుచర్ల జనవరి 26 (ప్రభాతవార్త)**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పాలకవర్గం తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు, ఈనెల 27న మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగుస్తుండడంతో ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు కౌన్సిలర్ గా ఒక సంవత్సరం మున్సిపల్ చైర్మన్ గా పదవి కాలం తనకు సంతృప్తిని ఇచ్చిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన నిధులతో శక్తి మేరకు పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సహకారం



మరువలేనన్నారు. మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ తో పాటు వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి , కౌన్సిలర్లు కొణతం చిన వెంకటరెడ్డి, రణపంగ నాగయ్య , బైరెడ్డి జితేందర్ రెడ్డి, షేక్ బాషా, నూకల సుగుణమ్మ, బానోతు లలిత భరత్, తాళ్లూరి సాయి, షేక్ షహనాజ్, వేమూరు నాగవేణి లను పట్టు శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాలకవర్గ సభ్యులను బంధుమిత్రులు మున్సిపల్ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది ఆర్పీలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సంక్షేమ పథకాల సర్టిఫికెట్ల పంపిణీ



**గరిడేపల్లి జనవరి 26 (ప్రభాతవార్త)**

మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆదివారం జరిగిన ప్రజా పాలన సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. మధ్యాహ్నం ఒంటిగంటకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగంతో ప్రారంభించిన కార్యక్రమం లో లబ్దిదారులకు సంక్షేమ పథకాలకు సంబంధించిన సర్టిఫికెట్లను అధికారులు అందజేశారు. మొదట ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు రైతు భరోసా ఆత్మీయ భరోసా కు ఎంపికైన లబ్దిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఇంకా కొన్ని దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని వాటిని కూడా పరిగణలోకి తీసుకొని అర్హులైన వారందరికీ ఈ సంక్షేమ పథకాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు సమావేశానికి వచ్చిన గ్రామ ప్రజలకు వివరించారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల కోసం 1754 మంది దరఖాస్తు చేసుకోగా 622 మందికి మంజూరైనట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారి దరఖాస్తులు కూడా పరిశీలించి వారిలో అర్హులైన వారు ఉంటే వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. ఆత్మీయ భరోసా పథకానికి 413 దరఖాస్తులు లాగా 186 మందికి మంజూరైనట్లు అధికారులు తెలిపారు. అనంతరం సమావేశానికి వచ్చిన లబ్దిదారులకు పథకానికి సంబంధించిన మంజూరు పత్రాలను అధికారులు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్యామ్ సుందర్ ప్రసాద్, తహసిల్దార్ బండ కవిత, ఎంపీడీవో సరోజ, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, గరిడేపల్లి ఎస్సై నరేష్, ఎంపీఓ హరి నాయక్, ఏపీవో సురేష్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, బిల్ కలెక్టర్లు సట్టి సతీష్, రావుల వెంకన్న, సుదిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులోకి ధర్నా చేస్తున్న బి ఆర్ఎస్ నేతలు

**నేరేడుచర్ల జనవరి 26 (ప్రభాతవార్త)**

డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డినినేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి దుర్భాషలాడగ పోలీసులు చర్యలు తీసుకోవాలని, కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఆయన ఆమరణ దీక్షతో బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా ఉద్రిక్తంగా రసాభాసగా మారింది. హుజూర్ నగర్ సిఐ చరమందరాజు నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ రంగంలోకి దిగి పోలీస్ సిబ్బందితో తరలివచ్చి ఆందోళనకారులను అదుపులోకి తీసుకొని పాలకీడు పోలీస్ స్టేషన్ కు తరలించడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎస్ఐ రవీందర్ నాయక్ నచ్చజెప్పినా నసే మిర అనడంతో హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు ధర్నా వద్దకు వచ్చి ఫిర్యాదులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ధర్నాను విరమించాలని తెలుపగా విరమించకపోవడంతో. సిఐ చరమందరాజు పోలీస్ సిబ్బందితో బలవంతంగా అదుపులోకి తీసుకొని సమీప పాలక వీడు పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు.... నేరేడుచర్ల మున్సిపాలిటీ లో కమిషనర్ అశోక్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డిల మధ్య జరిగిన వార్డు వివాద ఘటనలో అప్పిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు పై కోర్టు దృష్టికి తీసుకెళ్లామని కోర్టు సూచన మేరకు కమిషనర్ పై కేసు నమోదు చేస్తామని, అప్పి రెడ్డి శనివారం రాత్రి స్థానిక ప్రధాన కూడలి వద్ద బిఆర్ఎస్ శ్రేణులతో రాస్తారోకో నిర్వహించి ప్రయాణికులకు ప్రజలకు ఆటంకం కలిగించినందుకు కేసు నమోదు చేసినట్లు సీఐ చరమంద రాజు విలేకరులకు తెలిపారు

## శక్తి వంచన లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడతా బీఎల్ఆర్

**వేములపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త)**

శక్తి వంచన లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అన్నపురెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. నిరంతర ప్రక్రియ అని అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి అందిస్తామన్నారు. గ్రామంలో 46 మంది లబ్ధిదారులకు గాను 16 మందికి రేషన్ కార్డులు, 240 మందికి గాను నూటముప్పై ఐదు మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, 21 మంది లబ్ధిదారులకు ఆత్మీయ భరోసా, అర్హత ఉన్న రైతులు అందరికీ రైతు భరోసా అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఏలాంటి విభేదాలు సృష్టించవద్దని, పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, స్పెషల్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్, ఎమ్మార్వో పుష్పలత, ఎమ్మార్వో పుష్పలత ఎండిఓ శారదా దేవి, నాయకులు కృపయ్య, మెండే లింగ నరసయ్య, మెండే శీను, సంద్రాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## బహుమతులను ప్రదానం చేసిన ప్రధానోపాధ్యాయులు

**మాడుగులపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త)**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇందుగుల హైస్కూల్, ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేస్తున్న, అదే పాఠశాల లో200809సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, భిక్షం లు మాట్లాడుతూ, పదవ తరతిగతి విద్యార్థులు ,కుంచం సంధ్య అలియాస్ కొడదల సంధ్య మరణించడంతో ఆమె జ్ఞాపకార్థంగా క్రీడలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం చాలా అభినందనీయం అని చెప్పుకొచ్చారు అలాగే సంధ్య, ఆత్మకు శాంతి చేకూరాలని, తోటి విద్యార్థులు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంధ్య తో, విద్య నభ్యసించిన,కొడదల లింగస్వామి, దారమళ్ల నాగరాజు,చెరుకు సతీష్, నాగిరె నర్సింహా,కామల్ల శ్రీనివాస్,కొడదల శంకర్, పందిరి కళ్యాణ్,ఎర్ర రవి చింతపల్లి సతీష్, ఇండ్ల రవి, పుట్ట నాగయ్య, పందిరి రాజేశ్వరి,పందిరి అనిత, యాట మమత,చింతమల్ల నాగమ్మ, వంగూరి సంధ్య, కుంచం స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి లో రక్తదాన శిబిరం

**గరిడేపల్లి జనవరి 26 (ప్రభాతవార్త)**

మండల కేంద్రమైన గరిడేపల్లి లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని తల సేమియా సికిల్ సెల్ సొసైటీ సహకారంతో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 60 మంది రక్తదానాన్ని అందించారు. వీరి నుంచి బ్లడ్ ప్యాంపూల్స్ స్వీకరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తల సేమియా బాధితుల కోసం చేపట్టిన ఈ రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం పట్ల పలువురు గరిడేపల్లి యూత్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐ చలికంటి నరేష్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, కానుగు హుస్సేన్, పిట్ట సైదులు, గరిడేపల్లి యూత్ సభ్యులు నకిరేకంటి సతీష్, కొత్తపల్లి రవి, చామకూరి హరీష్, నకిరికంటి రవి, పిట్ట వీరేందర్, అల్లంపల్లి శేఖర్, బచ్చలకూరి నాగార్జున, నందిపాటి రవి, ఉడుముల నవీన్, గుడిపూడి దినేష్ తో పాటు గ్రామస్తులు బ రిగెల విజయ్ కుమార్, మాతంగి గోపి బాబు, గుండు సైదులు, కొప్పుల శ్రీనివాసరెడ్డి, మచ్చ హుస్సేన్, మాచర్ల రవి, చామకూరి అనిల్, నందిపాటి రవీందర్, మచ్చ నగేష్, లక్ష్మీనారాయణ, జలంధర్, పిట్ట శ్రీను, నాగార్జున, కొత్తపల్లి పవన్, నందిపాటి అరవింద్, పిట్ట నాగరాజు, మాతంగి దావీదు, మచ్చ ఆదాం, పిట్ట బండి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అశయ సాధనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### -ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*మిర్యాలగూడ, జనవరి 26 ప్రభాతవార్త*



భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోజరిగిన వేడుకల్లో జాతీయ జెండాను అవిష్కరించి అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్‌భవన్‌లో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్‌తో కలిసిజాతీయ జెండా అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలురాఘవేంద్రగౌడ్, లావణ్య, ఫర్వీన్, హెడ్‌కానిస్టేబుల్ గౌసిద్దీన్, వెంకటి, కానిస్టేబుళ్లు లతీఫ్, అనిల్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభువరం, బందారు నరేష్‌కుమార్, కరుణాకర్, సుభాష్, రమణ, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు. మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ప్రధానోపాధ్యాయులు కోట్యానాయక్, అదర్శపాఠశాల కమిటి చైర్మన్ చంద్రమ్మ, గ్రామకార్యదర్శి జగదీష్‌చంద్ర, అంగన్‌వాడీ టీచర్లుజంగా మల్లేశ్వరమ్మ, ఝాన్సీ, పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధనాచారి, కవిత, గ్రామ పెద్దలు మైలాపల్లి వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు గాయత్రి ఫర్టిలైజర్ యాజమాని ఉప్పనేని లక్ష్మణ్‌రావు, మగల్ సైదావలి సహకారంతో బహుమతులను అందజేశారు. అదే విధంగాపట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్ అధ్వర్యంలోజాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాడి రాజు, చిన్నపంగు గోపయ్య, కోడిరెక్క మట్టయ్య, ఎడ్విన్, దేశబోయిన నరేందర్, ఓరుగంటి చంద్రశేఖర్, నాదెండ్ల రంగన్న, పచ్చ రవి, చింత శ్రీనివాస్, పెట్టా ప్రియాంక, జయప్రకాష్, వలంపట్ల మధుబాబు, నాగటి జోసెఫ్, పెట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి డైరెక్టర్ జయరాం నాయక్

*త్రిపురారం. ప్రభాతవార్త:*

రైతుల సంక్షేమమే ధ్యేయంగా త్రిపురారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తున్నామని బాక్స్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ దానవత్ జయరాం నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక ఫాక్స్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన సీఈఓ నర్సయ్యతో కలిసి మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం తమ పాలకమండలి పదవి బాధ్యతలు చేపట్టినప్పుడు సహకార సంఘం 6 కోట్ల అవుట్ స్టాండింగ్ ను 10 కోట్లకు పెంచామని, అదేవిధంగా సంఘ ఆదాయ వనరుల పెంపు కొరకు రూ 55 లక్షల వ్యయంతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడంతోపాటు సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన పాత గోదాం స్థానంలో రెండు కోట్ల



నాబార్డు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న తమ సహకార సంఘం అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ఆయన వెంట వైస్ చైర్మన్ ఇంజం నారాయణమ్మ రాంరెడ్డి, డైరెక్టర్లు వెంకట్ రెడ్డి, సైదా నాయక్, సైదులు, నారాయణరెడ్డి, అనుముల వెంకట్ రెడ్డి, చెన్నాలు తదితరులున్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి



*త్రిపురారం ప్రభాతవార్త.*

అర్హులైనప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలం దుతాయాని మండల ప్రత్యేక అధికారి లీల అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా కార్యక్రమాలను ఆదివారం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన కంపాలపల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాల అర్హుల జాబితా ననుసరించి లబ్ధిదారుల కు ఆయా పథకాల మంజూరు పత్రాలను అందజేశామని, ఇది నిరంతర ప్రక్రియని ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు మండలంలోని ఇతర గ్రామాలలో కూడా ఆయా సంక్షేమ పథకాల లబ్ధిదారుల కు లబ్ధి చేకూరే విధంగా ఆయా పథకాల ప్రయోజనం అందిస్తామన్నారు. గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు 70 రైతు భరోసా362 రేషన్ కార్డులు97 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 06 మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, తహసీల్దార్ గాజుల ప్రమీల, మండల వ్యవసాయాధికారి పార్వతి చౌహన్, మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్, ఏఈ గార్లపాటి వెంకట్ రెడ్డి, ఏపీవో శ్యామల, ఏపిఎం అశోక్ కుమార్, ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, సంతోష, ఎఎంసి వైస్ చైర్మన్ బూసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, ఏఈఓ అబ్దుల్ సమీర్, పంచాయతీ కార్యదర్శి కోటి లింగయ్య తదితరులున్నారు

## పూసల పాడు లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*: మాడుగులపల్లి, జనవరి 26 ప్రభాతవార్త.*

భారత దేశ పౌరులందరికి, సమాన హక్కులను కల్పిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మ గౌరవాన్ని కాపడుతూ రూపొందించి రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఇది. ఇప్పటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని, పూసల పాడు గ్రామ పంచాయతీ కార్యాలయం లో, 76 వ, గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, కాంగ్రెస్ నాయకులు, మందడి శ్రీధర్ రెడ్డి, జొన్నలగడ్డ మధుకర్ రెడ్డి , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అమ్మఒడి యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*: మాడుగులపల్లి, జనవరి 26 ప్రభాతవార్త.*



భారత దేశ పౌరులందరికి, సమాన హక్కులను కల్పిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మ గౌరవాన్ని కాపడుతూ రూపొందించి రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఇది. ఇప్పటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని, కల్వలపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం లో, 76 వ, గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలోఅమ్మఒడి యువజన సంఘం అధ్యక్షులు చిట్యాల కిరణ్, సభ్యులు , పాఠశాల ఉపాధ్యాయుడు అంకె పాక నాగయ్య, పోకల రాజు, చిట్యాల సందీప్, లాజర్, క్రాంతికుమార్, చిట్యాల సుమంత్, చిట్యాల గోపి, లక్కీ వల్లంపట్ల వేణు, చిట్యాల ఏబు, చిట్యాల అశోక్, గ్రామ పెద్దలు, మహిళలు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

## ప్రతి ఆటో డ్రైవర్‌కు ఫ్రీ లైసెన్స్‌లు..ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్



*మిర్యాలగూడ, జనవరి 26 ప్రభాతవార్త*

ప్రతి ఆటో డ్రైవర్‌కు ఫ్రీగా లైసెన్సులు, యూనిఫామ్స్ అందిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అదివారం పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో రవాణా, పోలీస్‌శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకుసబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తో కలిసి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ముందుకుగా రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్‌ను అవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. అటో కార్మికుల సంక్షేమానికి, భద్రతకు కృషి చేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు అటో డ్రైవర్లు సహకరించాలనికోరారు. అటోలతో పాటు ఇతర వాహనాలను నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యానికి చేరాలని విజ్ఞప్తి చేశారు. వాహన యాజమానులు లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ ఇతర పత్రాలు కలిగియుండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలకు 1200 అటోలు రాగా వాటిలో 350 అటోలపై పట్టణ ట్రాఫిక్ నెంబర్లు వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, తహశీల్దార్ హరిబాబు, డిటిసి వాణి, ఎంవిఐలు వీరస్వామి, కొండయ్య, లావణ్య, టూటౌన్, రూరల్ సిఐలు నాగార్జున, వీరబాబు, ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్, ఎస్ఐలు పి. లోకేష్, రాంబాబు, కృష్ణయ్య, సైదిరెడ్డి, హరిబాబుతదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం

*త్రిపురారం. ప్రభాతవార్త.*



భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కున్ రెడ్డి విజయ కుమారి జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా పోలీస్ అధికారి శరత్చంద్ర పవా ర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు ( స్థానిక సంస్థలు) పూర్ణచందర్, జె. శ్రీనివాస్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి తదితరులున్నారు. అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది: విజయ కుమారి. జిల్లా స్థాయిలో ఉత్తమ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా తమకు లభించిన అవార్డుతో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలులో ప్రభుత్వ ప్రాధామ్యా లను గుర్తించి అర్హులైన పేదలకు వాటిని పారదర్శకంగా అందేలా చేయడమే తమ కర్తవ్యం అన్నారు. తమకు అవార్డు అందించిన జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో పాటు, విధి నిర్వహణలో తమకు అన్ని విధాలా సహకరించిన మండల స్థాయి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమెను మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 26 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, పార్టీ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఇతర సంఘాల ఆధ్వర్యంలో అనేకచోట్ల జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు గొప్పగా నిర్వహించారు. పలు పాఠశాలల్లో, కళాశాలల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలు, క్విజ్, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వి.శ్రీనివాసులు, పట్టణ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగార్జునరెడ్డి, సిఐ కార్యాలయంలో సిఐ జి.చరమందరాజు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.రామారావు, జూనియర్ కళాశాలలో జానపాటి కృష్ణయ్య, ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ జక్కుల నరేందర్‌యాదవ్, విద్యుత్ డీఈ కార్యాలయంలో వెంకట కృష్ణయ్య, వ్యవసాయ కార్యాలయంలో ఏడిఏ రవినాయక్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో లావణ్య, ఎస్సీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ జి.వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు కె.పాపారావులు జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని వివరించారు. అలాగే అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో సిఐ చరమందరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. పెరల్ ఇనిఫినిటీ పాఠశాలలో డిసి ప్రకాశ్ తోపాటు పలు ప్రైవేట్ విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలలో నిర్వాహకులు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# 10వ వార్డులో సిసి రోడ్డు, 13వ వార్డులో స్మశానవాటిక పనులకు శంకుస్థాపన

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 26 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని 10వ వార్డులో రూ.4 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ గుండా ఫణికుమారిలు ఆదివారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో 5సంవత్సరాల కాలంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, తాగునీటి వసతులు, పారిశుద్ధ్యం మెరుగు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వార్డు ప్రజల అభిమానంతో గెలిచినందుకు వార్డులో అభివృద్ధితో వారి రుణం తీర్చుకున్నట్లు కౌన్సిలర్ ఫణికుమారి ఈ సందర్భంగా ప్రత్యేకంగా పేర్కొన్నారు. అలాగే పట్టణంలోని 13వ వార్డులో ఎస్టీ స్మశానవాటిక ఏర్పాటు కోసం డిఎంఎఫ్‌టి నిధులు రూ.12లక్షలతో చైర్మన్ గెల్లి అర్చన రవి, ఐఎన్‌టియుసి జోనల్ మెంబర్ ఎరగాని నాగన్నగౌడ్ లు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మాజీ జడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, పశ్య వెంకటరెడ్డి, కౌన్సిలర్లు కస్తాల శ్రావణ్, కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, రాంగోపి, చిలకబత్తిని సౌజన్య, బొల్లెద్దు ధనమ్మ, కారింగుల విజయలక్ష్మీ, అట్లూరి మంజుల, అస్మానజీర్, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రి భాస్కర్, జక్కుల శంభయ్య, జక్కుల వీరయ్యతోపాటు పార్టీ నాయకులు గెల్లి రవి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, జక్కుల మల్లయ్య, దేవరం రాంరెడ్డి, పశ్య రాంరెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఎడ్ల విజయ్, కోటిరెడ్డి, దుగ్గి వర్మ, చారి, కాంట్రాక్టర్ గండు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శిని చంపుతానని బెదిరించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 26 ప్రభాతవార్త



వరంగల్ జిల్లాలో రాయపర్తి మండలం వాంకుడోతు తండా పంచాయితీ కార్యదర్శి అభిలాష్‌ను ఫోన్ చేసి చంపుతానని బెదిరించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల డిస్ట్రిక్ట్ ఫోరం అధ్యక్షులు పిడమర్తి ఇంద్రబాబు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ అభిలాష్ వాంకుడోతుతండా గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రభుత్వ పథకాలైన రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డుల అర్హుల జాబితాలో తన పేరు రాలేదని వాంకుడోతు రవీందర్ ఫోన్‌లో నానా దుర్భాషలాడుతూ ఒక ఎకరం అమ్మిఅయినా నిన్ను చంపుతానని బెదిరించాడని తెలిపారు. అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తిస్తున్న సమయంలో రాజకీయాలను అడ్డుపెట్టుకొని ఇష్టం వచ్చినట్లుగా కొంత మంది ప్రవర్తించడం సరైంది కాదని బెదిరించిన వ్యక్తిపై పలు పంచాయితీల కార్యదర్శులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో బెదిరించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పంచాయితీ కార్యదర్శికి రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాపురాక్స్(మున్నూరు కాపు సంఘం) క్యాలెండర్, స్టిక్కర్ల ఆవిష్కరణ

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 26 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలో ఆదివారం కృష్ణా జిల్లా జగ్గయ్యపేటకు చెందిన కాపురాక్స్(మున్నూరుకాపు సంఘం) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, అలాగే స్టిక్కర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాపుసంఘం సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నూతన సంవత్సర క్యాలెండర్, స్టిక్కర్లను రూపొందించిన కాపురాక్స్ అడ్మిన్ చల్లా శ్రీనివాసరావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపుసంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూళిపాల శ్రీనివాస్, రాయల వెంకటేశ్వర్లు, నాయకులు కొట్టు శేఖర్, ఏపూరి సందీప్, బండి నాగేశ్వరరావు, కొట్టు వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, రమేష్, విద్యాసాగర్, కృష్ణ, రాము, సాయి, చరణ్, చలువాది కరుణాకర్, అనంత రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 26 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ వెంకట కృష్ణయ్య హుజూర్‌నగర్, కోదాడ పరిధిలో గత సంవత్సరం భారీ వరదల వల్ల విద్యుత్ సంస్థకు నష్టం వాటిల్లకుండా ఒరిగిన విద్యుత్ స్తంభాలను రాత్రనక, పగలనక కష్టపడి యుద్ధప్రాతిదికన సరిచేసి ఎక్కడా కూడా విద్యుత్ సరఫరాకు అంతరాయం జరగకుండా కృషి చేసిన 40 మంది లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్లు, ఉద్యోగుల ను ప్రత్యేకంగా అభినందించి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్, కోదాడ ఏడీఈలు సక్రునాయక్, వెంకన్న, ఏఈలు రాంప్రసాద్, శ్రీనివాసరావు, సైదా, సీతారాం, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు

మేళ్లచెరువు జనవరి 26 ప్రభాతవార్త



మండలంలోని 14 గ్రామ పంచాయితీల పరిధిలోగల అన్ని గ్రామాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సంబరాలు, జాతీయ పతాకావిష్కరణలు, పుర వీధులలో విద్యార్థుల ఊరేగింపులు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పోలేని జ్యోతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొత్తఉపేందర్, హేమ్లతండాలో కనిశెట్టి నాగేంద్రబాబు, మంగలికుంతండాలో బానోతు సునిత, కందిబండలో షేక్ రషీద్, నల్లబండగూడెంలో బండి రామకృష్ణ, రేవూరులో కాంపాటి వెంకటేశ్వర్లు, రామాపురంలో దొంతగాని శ్యామ్‌కుమార్, యతిరాజపురంతండాలో గోరుగంటి దీప్తి, రామాంజనేయతండాలో చక్కెర రాజశేఖర్‌రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను అందించడమే ప్రధాన ఆశయం

మేళ్లచెరువు జనవరి 26 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామంలో ఆదివారం రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులు లబ్దిదారులకు అందజేసే గ్రామసభ భారీ స్థాయిలో జరిగింది. ఈ సభలో జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుల అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ గజవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలందరికీ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను అందించడమే ప్రధాన ఆశయంగా పని చేస్తున్నామని అన్నారు. లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ, ఎస్ఐ పరమేష్, మాజీ ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావుతోపాటు అన్నిశాఖల అధికారులు, అన్ని పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎంపిడివోగా ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు జనవరి 26 ప్రభాతవార్త

భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ ఉత్తమ ఎంపిడివోగా జిల్లాకేంద్రంలో ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఏపిఎం రామిశెట్టి శ్రీనివాస్ ఉత్తమ ఏపిఎంగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు ఉత్తమ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం

మేళ్లచెరువు జనవరి 26 ప్రభాతవార్త



స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా విద్యార్థులకు తహసిల్దార్ పోలేని జ్యోతి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# బంగారు తాపడంకు వచ్చిన విరాళాల గురించి శ్వేతపత్రం విడుదల చేయాలి

## -యాదాద్రి దేవాలయ ఆదాయానికి గండి

## కొడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దివ్య విమాన గోపురానికి బంగారు పూత కొరకు వచ్చిన విరాళాలపై దేవస్థాన యంత్రాంగం శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ గారు మాట్లాడుతూ శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి యొక్క దేవాలయం పునర్నిర్మాణం తర్వాత దివ్య విమాన గోపురానికి బంగారు పూత చేయించాలని ఉద్దేశంతో గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం విరాళాలు సేకరణ ప్రారంభించిందని, అయితే అప్పుడు ఉన్నటువంటి నాయకులు, వ్యాపారస్తులు ఆ యొక్క స్వర్ణ తపడానికి భారీగా ధన రూపేనా బంగారు రూపేనా విరాళాలు ఇవ్వడం జరిగిందని, అయితే ఆనాడు చాలామంది అప్పుడు నటువంటి బంగారం యొక్క ఖరీదు కట్టి ఆ యొక్క ధనాన్ని విరాళంగా దేవస్థానానికి అందజేశారు కానీ ఆ యొక్క బంగారం కొనుగోలు చేయకుండా బ్యాంకులో డిపాజిట్ చేయడం ద్వారా ఆ యొక్క దాతలు మనోభావాలు దెబ్బ తినడం జరిగిందని, ఎందుకంటే ఆనాడు తులం రూ.50 వేలు ఉందని, ఇప్పుడు రూ.80 వేలకు చేరిందని, అప్పుడు కిలో కు రూ.50 లక్షలు కాగా ఇప్పుడు రూ.80 లక్షలు అవుతుందని అన్నారు. మరి ఇంత వ్యత్యాసం ఉన్నప్పుడు 50 లక్షల రూపాయలకు కిలో బంగారం ఎలా వస్తుంది దీనిపైన అప్పుడున్నటువంటి అధికారుల పైన చర్యలు తీసుకోవాలని, మొత్తం విరాళం మీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. . సమావేశంలో ఉపాధ్యక్షులు బందారపు మల్లేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బోడ బుచ్చి బాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మండోజు నరేశ్ సీనియర్ నాయకులు బెలిదే అశోక్, జవహర్, పలుగుల సురేష్, ఆకుల దేవేందర్ , శివరాత్రి శ్రీశైలం , వంశీ , శివ , కర్రె లక్ష్మణ్ ,శ్యామ్ , సందే శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*తుర్కపల్లి ,జనవరి 26 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్ పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్ర రెడ్డి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో ఉమాశ్రీ విద్యుత్ సబ్స్టేషన్లో ఏ ఈ బిక్షపతి ఐకెపి కార్యాలయంలో ఏపీఎం యాదగిరి ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మాలతి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శైలజ కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ బిజెపి మండల పార్టీ కార్యాలయంలో శత్రు నాయక్ నాయక్ టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ప్రధాన చౌరస్తాలో లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ ,అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేశ్వర్లు సూపరిండెంట్ వినోద్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ కల్పన ఆర్ఐలు జహంగీర్ రఘు రామారావు సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ అన్ని శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

*ఆలేరు జనవరి 25 ప్రభాతవార్త*



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, గ్రామాలలో కొత్తవారు ఎవరైనా కనిపించినట్లయితే 100 కు సమాచారం ఇవ్వాలని ఆలేరు ఎస్సై రజినీకర్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో సైబర్ నేరగాళ్లపై యువతకు అవగాహన కార్యక్రమం లో వారు పాల్గొని మాట్లాడుతూ. ఫోన్ చేసి డబ్బులు లోను రూపంలో ఇస్తామని చెప్పగానే వెంటనే మీ ఓటీపీ నెంబర్ చెప్పకూడదు అన్నారు. మిస్సై చెప్పి డబ్బులు పోయినట్లయితే 1930 నెంబర్కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు, కరుణాకర్, నవీన్, మల్లిక తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికి అంచెలంచెలుగా ప్రభుత్వ పథకాలు

*మోటకొండూర్ జనవరి 25 ప్రభాతవార్త*

అంచలంచెలుగా ప్రభుత్వ పథకాలు అందిస్తామని మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ అన్నారు ఆయన ఆదివారం మండల పరిధిలోని కదిరేణి గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ఎవరు అధైర్య పడవద్దని అంచలంచెలుగా అందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోరకు 137 దరఖాస్తులు రాగా 21 మంది అర్హులుగా, రేషన్ కార్డులు 101మంది దరఖాస్తులు చేసుకోగా 38మందికి అర్హులుగా, రైతులకు రైతు భరోసా 265 మందికి 902.08 ఎకరాల భూమికి రైతు బరోస,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 10 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ ఇందిర, సబ్ రిజిస్టర్ తహసిల్దార్ శాంతిలాల్, ఎ ఓ రమాదేవి,ఎ పి ఓ అరుణకుమారి, ఆర్ ఐ రామారావు పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

*మోటకొండూర్ జనవరి 26 ప్రభాత వార్త*

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా మండల కేంద్రంలో కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో ఇందిరా, సబ్ రిజిస్టర్ తాసిల్దార్ కార్యాలయం లో సబ్ రిజిస్టర్ తాసిల్దార్ శాంతి లాల్, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఉపేందర్, రైతు వేదిక క్లస్టర్లో మండల వ్యవసాయ అధికారిని రమాదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మోజెస్ రాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే రఘురాం రెడ్డి, గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీ ఓ చంద్రశేఖర్ వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు , కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జీవిలికపల్లి వెంకటేష్, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి ,రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంఘం అధ్యక్షులు అనంతల తిరుమలరెడ్డి, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సురుపంగా శ్రీనివాస్, కురుమ సంఘం ఆధ్వర్యంలో కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు వివిధ సంఘాల ఆధ్వర్యంలో సంఘాల అధ్యక్షులు జాతీయ జెండా ను ఎగురవేశారు బస్టాండ్ ఆవరణలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కార్యక్రమాలు ప్రజలను కట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నూతన మొబైల్ అసోసియేషన్ఎన్నిక

*.ఆలేరు జనవరి 25 ప్రభాతవార్త*

ఆలేరు మొబైల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం కమిటీ ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులు గా పెండెం శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీగా బైరి బాలకృష్ణ, కోశాధికారిగా శ్యామల సంతోష్, ఉపాధ్యక్షులుగా గనగాని సంపత్, సముద్రాల వేణు, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

# లబ్ధిదారులకు నాలుగు పథకాల ఉత్తర్వులు అందజేత

## -అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా సైదాపూర్ గ్రామంలో మొదటి విడతగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలను ప్రజాపాలన గ్రామ సభ ద్వారా ఉత్తర్వులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో రైతు భరోసా 918 , ఇందిరమ్మ ఇల్లు 172 , రేషన్ కార్డ్స్ 91, ఆత్మీయ భీమా 28, లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను తన సొంత గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు ఆ తర్వాత ట్రాక్టర్ నడుపుతూ గ్రామ పంచాయతీ వద్ద కు చేరుకుని సమావేశంలో పాల్గొన్నారు.గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాజకీయ అవకాశం కల్పించిన నా సొంత గ్రామంలో ఈ పథకాలను అమలు చేసుకొని చివరి లబ్ధిదారుల వరకు పథకాలను అందించే ఆవకాశం కలగడం చాలా సంతోషమన్నారు, రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇల్లు,నిరంతర ప్రక్రియ అన్నారు.

# రాజకీయంలో వీడ్కోలు అనేది పదవికే గాని సేవకు కాదు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల వీడ్కోలు సన్మాన సభ ఆదివారం రోజు మధ్యాహ్నం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై మున్సిపల్ పాలకవర్గాన్ని శాలువా తో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాజకీయంలో వీడ్కోలు అనేది పదవికే గాని సేవకు కాదన్నారు.ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నాయకులకు ప్రజల గుండెల్లో ఎప్పుడూ పదవి ఉన్నట్టే అన్నారు.సేవా దృక్పథం ఉన్న నాయకులకు నిరంతరం ప్రజల అభిమానం ఉన్న నాయకులకు విరమణ అనేది ఉండదని,మళ్ళీ ఎన్నికలు వచ్చే వరకు మిమి వార్డుల్లో బాధ్యతయుతంగా పని చేసి అభివృద్ధి సహకరించాలన్నారు.

# లబ్ధిదారులకు ఉత్తర్వుల పత్రాలు అందజేత

*ఆలేరు, జనవరి 26 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాల లబ్ధిదారులకు ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ప్రొసీడింగులను అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లకు 330 మంది దరఖాస్తులు చేసుకోగా 49 మందికి, రేషన్ కార్డులు 136 మంది దరఖాస్తు చేసుకోగా 73 మందికి, రైతు భరోసా 364 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 44 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోపాల్, ఏ డి ఏ పద్మజ, ఎంఈఓ శ్రీనివాస్, తహసీల్దార్ అంజిరెడ్డి, డి టీ ప్రదీప్, ఆర్ ఐ పూర్ణ చందర్, ఏ ఈ ఓ శాలిని, ఎస్ ఐ రజినీకర్, నాయకులు కర్రే అజయ్, పెరపు స్వామి, అధికారులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది

**తుంగతుర్తి, జనవరి 27. ప్రభాతవార్త**

సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకు అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలు కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశాల మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి నా మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా మత్స్యశాఖ అధికారి నాగుల నాయక్ తో పాటు అధికారులతో కలిసి లబ్ధిదారులకు సంక్షేమ పథకాల సర్టిఫికెట్లను అందజేశారుఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,తాహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో శేషు కుమార్, డిప్యూటీ తహసిల్దార్ కంట్లమయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ,



ఏపీవో కృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఏఈఓ లు సృజన,మహిత,జ్యోత్స్న, వివిధ గ్రామాల కార్యదర్శులు రఘు, నర్సింగ్, నవీన్, వెంకటేష్, రమేష్, వీరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ కమలాకర్, సింగారం తండా మాజీ సర్పంచ్ పద్మ శంకర్, ఉప సర్పంచ్ సుధాకర్,మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కలకట్ల మల్లేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు

**మద్దిరాల/ జనవరి 26: ప్రభాతవార్త :**

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో ఆదివారం నాడు ప్రజా పాలన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 34 మంది లబ్ధిదారులు రైతు భరోసా 172 నూతన రేషన్ కార్డులు 44 ఇందిరమ్మ ఇండ్లు 58 లబ్ధిదారుల ఎంపిక అయ్యారని ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే వారిని గుర్తించి అవకాశం కల్పిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్,మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, తాసిల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఎంపీ ఓ ఇబ్రహీం హార్టికల్చర్ ఆఫీసర్ ప్రణీత ఏపీవో వెంకన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కాల అవిల మల్లు, రఘుపతి, తిరుమలేష్, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**తిరుమలగిరి జనవరి 26 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా మంజూరీ అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, జాతీయ జెండాను ఆవిష్కరించారు.. వీటితోపాటు వివిధ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్లు ఆయా గ్రామాలలో మూడు రంగుల జెండాలు ఎగరవేశారు గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రారంభించిన అధికారులు.

**తిరుమలగిరి జనవరి26 ప్రభాతవార్త.**



మండలంలోని కోక్యా నాయక్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో లాంచనంగా ప్రారంభించిన అనంతరం మండలంలో తండాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇల్లు నాలుగు పథకాలు ప్రారంభించారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరి ప్రసాద్, ఎంపీడీవో లాజర్, డిప్యూటీ తహసిల్దార్ జాన్ మమ్మద్, ఎస్. ఐ . సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, జుమ్మిలాల్, అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు మహా ధర్నాను జయప్రదం చేయాలి

**.నూతనకల్.. జనవరి 26 ప్రభాతవార్త.**

. రేపు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే రైతు మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలి రావాలని అన్నారు.అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,ఇండ్లు,రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఉన్నారు.ఈ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయి గౌడ్, గాడుదుల లింగరాజు యాదవ్, మొగుళ్ళ వెంకన్న,బత్తుల విద్యాసాగర్,మూరగుండ్ల సైదులు, పంతం యాకయ్య, సురేందర్, ఉప్పుల వీరు యాదవ్, విజయ్, అనిల్ పాల్గొన్నారు.



# .ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**నూతనకల్.. జనవరి 26 తర్వాతవార్త.**



.తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనస భ్యులు మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బక్కహేమ్ల తండా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని దానికి నిదర్శనమే ఈరోజు ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమని అన్నారు.సంక్షేమ పథకాలైన రైతు భరోసా పథకం కింద 439 మంది లబ్ధిదారులకు 17,44,000 వేల రూపాయలు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 56 మంది లబ్ధిదారులకు 6,72000 వేల రూపాయలు,రేషన్ కార్డులు 65 మంది లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఇండ్లు 111 మంది లబ్ధిదారులకు మొత్తంగా 775 మంది లబ్ధిదారులకు 6,90,22000 రూపాయలకు చెందిన మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. సేవాదళ్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు గుగులోత్ కృష్ణా నాయక్,శంకర్ నాయక్,సజ్జన్ నాయక్,ఆయా శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,ఆర్ ఐ లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరి కి ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు.

**నాగారం జనవరి 26 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అనంతుల మహేశ్వరి ఉత్తమ ఎంప్లాయ్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. రెవెన్యూ శాఖలో తను చేసిన సేవకు గుర్తింపుగా ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు దక్కిందని తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. ప్రజాసేవలో ముందున్న వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.

## సూర్యాపేట వార్త

# ప్రకృతి ప్రేమికుడు కి గవర్నర్ పురస్కారం

**మోతె.. జనవరి 26 ప్రభాతవార్త.**



.జలసాధన సమితి జాతీ య అధ్యక్షుడు దుశర్ల సత్యనారాయణ కు పర్యావరణ విభాగంలో గవర్నర్ ప్రతిభ పురస్కారం ఆదివారం గవర్నర్, సీఎం చేతుల మీదుగా అందుకున్నారు. రాఘవపురం లో తనకున్న 70 ఎకరాల భూమిని మానవ అడవిగా సృష్టించాడు. దుశర్ల సత్యనారాయణకు గవర్నర్ పురస్కారం రావడం పట్ల ప్రకృతి ప్రేమికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మద్దిరాల/ జనవరి 26: ప్రభాత వార్త:**

మద్దిరాల మండల కేంద్రముతో పాటు మండల పరిధిలోని వివిధ



గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అమిన్ సింగ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సత్యనారాయణ రెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వీరన్న ఇందిరా క్రాంతి కార్యాలయంలో ఏపిఎం మైసయ్య మద్దిరాల రైతు వేదికలో ఏవో అనూష రోయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దిరాలలో ఎంఈఓ వెంకట్ నారాయణ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు బారాస పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎస్ఏ రజాక్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వడ్డానం కిరణ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్ ఐ వీరన్నతో జండా ఆవిష్కరణ చేయడం జరిగినది అలాగే వివిధ గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో జిల్లా పరిషత్ పాఠశాలలో యూత్ కమిటీ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేశారు అనంతరం పిల్లలకు గేమ్స్ లో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

# వైద్యరంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందజేత.

**.నూతనకల్.. జనవరి 26 ప్రభాతవార్త.**

....మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి ఆశ్రిత, సూపర్వైజర్ చిన్ని, ల్యాబ్ టెక్నీషియన్ ఉషారాణి లు వైద్యరంగంలో విశేష సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఎంహెచ్వో డాక్టర్ కోటచలం చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాలను ఆదివారం అందుకున్నారు.ఈ సందర్భంగా వారికి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు



## ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జనవరి 26 (ప్రభాతవార్త)*

చౌటుప్పల్ మండలంలో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాడ వాడల మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. పల్లె పల్లెలో పండగ వాతావరణం చోటుచేసుకుంది. చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో జడ్జీ మహంతి వైష్ణవి, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హరిక్రిష్ణ, మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపిడిఓ బి.సందీప్‌కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ఎసిపి కార్యాలయంలో ఎసిపి మధుసూదన్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విజయ్, సిహెచ్‌సిలో డా॥అలివేలు, టిఎస్.బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సరోజమ్మ, సింగిల్‌విండో కార్యాలయంలో సిఇఓ రమేష్, ఓఎ కార్యాలయంలో ముత్యాల నాగరాజు, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి



వి.రవీందర్‌రెడ్డి, పద్మశాలి యువజన సంఘంలో అధ్యక్షులు గోశిక వినయ్‌కుమార్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపిటిసిలు, ఆయా గ్రామాల్లో జరిగిన వేడుకల్లో మాజీ సర్పంచులు తదితరులున్నారు.



## జిల్లా ఉత్తమ కార్యదర్శిగా రాజేందర్

*త్రిపురారం.(ప్రభాతవార్త):*

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీ కార్యదర్శులు ఎంపికైన త్రిపురారం పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్ ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ ల చేతుల మీదుగా



అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా అదనపు కలెక్టర్లు పూర్ణచందర్, జే శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తదితరులున్నారు. జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా అవార్డు అందుకున్న కోడి రెక్క రాజేందర్ ను మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది అభినందించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 26 (ప్రభాతవార్త)*

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి బి.జయశ్రీ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమలుకు సిద్ధమైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన కోతులాపురం గ్రామంలో ఆదివారం ప్రత్యేక సభను ఏర్పాటు చేసి ఆయా పథకాల కింద ఎంపికైన రేషన్ కార్డుల కింద 87, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 43, రైతు భరోసా కింద 294, ఇందిరమ్మ ఇండ్లకు 44 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఎంపిక పత్రాలను అందజేశారు. ఈ



కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, తహశీల్దార్ కృష్ణ, ఎఓ వర్షిత, ఎంపిఒ నర్సింహారావు, ఎపిఒ ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శి దశరథ తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*మాడుగులపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త*

.భారత దేశ పౌరులందరికి, సమాన హక్కులను కల్పిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మ గౌరవాన్ని కాపడుతూ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఇది. ఇప్పటికి 75 సంవత్సరాలు పూర్తి



చేసుకుని, 76 వ,గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని, మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో జాతీయ పతాకఆవిష్కరణ అనంతరం మాడుగులపల్లి మండల ఏపీఎం భాషిపాక చంద్ర శేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సీసీ లు నాగయ్య, సైదులు, స్వాగత్ రావు, కంప్యూటర్ ఆపరేటర్ నాగమణి, విఓఏ లు సంతోష, సైదమ్మ, మహిళా సమాఖ్య కార్యదర్శి సంధ్య, కోశాధికారి సుశీల, ఈసీ సభ్యులు, సైదమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 26 (ప్రభాతవార్త*

సంస్థాన్ మండల వ్యాప్తంగా భారత 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దా ర్ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణ, ఎండిఓ కార్యాలయం లో ఎంపిడిఓ ప్రమోద్‌



కుమార్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు వ్యాపార, వాణిజ్య సముదాయాల ముందు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ప్రముఖులు తదితరులున్నారు. అదే విధంగా బిజెపి కార్యాలయం ముందు బిజెపి ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యదర్శి దోనూరి వీరారెడ్డి, సుర్వి రాజు, భాస్కర నర్సింహా, దాసోజు వెంకటాచారి, నందగిరి జగత్, యాదగిరి, సుధాకర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గిరిబాబు, మంజునాథ్‌రెడ్డి, యాదయ్య, జంగయ్య, వెంకటేశం, సాయి తదితరులున్నారు.

## రావులపెంట వాసికి" ఇంటింటా ఇన్నోవేషన్" అవార్డు

*వేములపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త*

మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన కోట నవీన్ 2025 సంవత్సరానికి టి జీసీ అందించిన ఇంటింటా ఇన్నోవేషన్ అవార్డు పొందాడు. ఈ సందర్భంగా



ఆదివారం గ్రామస్తులు అభినందించి సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వం టిజిపిసి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ ఇస్తున్న అవార్డు గ్రామానికి చెందిన వ్యక్తికి రావడం సంతోషమన్నారు. ఐదు లక్షల రూపాయల ఖర్చు గల డ్రోన్ స్ప్రేయర్ కు బదులుగా 50 వేల రూపాయలతో వ్యవసాయ డ్రోన్స్ స్ప్రేయర్ ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్ రెడ్డి ,గ్రామస్తులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, శ్రీరామ్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, తరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బరోసా

*చౌటుప్పల్, జనవరి 26 (ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం చిన కొండూరు గ్రామంలో గత ఏడాది ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన తిగుళ్ల భానును ఆదివారం ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి పరామర్శించారు. మండల పర్యటనలో భాగంగా బాదితుడి ఇంటికి వెళ్లి ఆయన ప్రమాద వివరాలను తెలుసుకున్నాడు. వైద్యం కోసం తనవంతు సహాయం అందిస్తానన్నారు. అదే విధంగా లక్కారంలో నూతనంగా నిర్మించిన వీరాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు, కార్మికులు తదితరులున్నారు.

## క్రీడా సామాగ్రి ఇవ్వడం లేదని ధర్నా

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 26 (ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం గ్రామ పంచాయతీలో ఉన్న క్రీడా సామాగ్రిని ఇవ్వడం లేదంటూ ఆ గ్రామ యువజనులు ఆదివారం గ్రామ పంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వైఖరిని నిరసిస్తూ మొండి వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు.

## పోలీస్ కార్యాలయం గణతంత్ర దినోత్సవ వేడుకలు

*: మాడుగులపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త*



.భారత దేశ పౌరులందరికి, సమాన హక్కులను కల్పిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మ గౌరవాన్ని కాపడుతూ రూపొందించి రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఇది. ఇప్పటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని, కల్వలపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం లో, 76 వ,గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది, మండల పోలీస్ కార్యాలయం లో,ఎస్ ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు,,పూసల పాడు పంచాయతీ కార్యాలయం లో, పంచాయతీ కార్యదర్శి రేమిడాల సునీత, కాంగ్రెస్ నాయకులు మందడి శ్రీధర్ రెడ్డి, జొన్నలగడ్డ మధుకర్ రెడ్డి లు పాల్గొన్నారు, మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో, ఏపీఎం భాషిపాక చంద్ర శేఖర్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన అనంతరం, రాజ్యాంగం దేశ పౌరలకు కల్పించిన హక్కులను, స్వేచ్ఛ, సమానత్వం, ఓటు హక్కులను పొందగలుగుతున్నారు అని మాట్లాడారు.

## స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలి

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 26 (ప్రభాతవార్త*

స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జనగాం గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఆదివారం బిఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం,



పాల్వాయి శ్రవంతితో కలిసి క్రీడా విజేతలకు బహుమతులను ఆదివారం రాత్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించి గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు తదితరులున్నారు.

# ఘనంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వీడ్కోలు

*చౌటుప్పల్, జనవరి 26 (ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీని రాజకీయాలకు అతీతంగా గత ఐదు సంవత్సరాలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని, తన పాలనకు సహకరించిన ప్రతి ఒక్కరికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ధన్యవాదాలు తెలిపారు. పదేళ్ల పదవి కాలం ముగింపు సందర్భంగా ఆదివారం పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తన ఐదేళ్ల పాలనలో వార్డు కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు, అధికారులు అన్ని విధాలుగా తనకు సహకరించారని గుర్తు చేసుకుంటూ బావోద్వేగాలకు గురై పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, పరిపాలన అధికారులు, సిబ్బంది మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజును ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో అంబేద్కర్, జాతీయ జెండాకు అవమానం

**భువనగిరి రూరల్ జనవరి 26 ప్రభాతవార్త**

: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి జెండా ఆవిష్కరిస్తున్న సమయంలో జెండా సపోర్టు తాడు తెగడంతో కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది ఇదే కాకుండా అంబేద్కర్ చిత్ర పటం లేకుండా జాతీయ జెండాను ఆవిష్కరించారని బీఆర్ఎస్, బీజేపీ, దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.అనిల్ కుమార్ రెడ్డి పై వ్యతిరేకంగా ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తుండగా పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఆగ్రహించిన పోలీసులు ఆందోళనకారులను అరెస్ట్



చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, బి ఆర్ ఎస్ నాయకులు పెంట నితీష్, నాగారం సూరజ్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తాం

**ఆత్మకూరు(ఎం) జనవరి 26 ప్రభాతవార్త:**



రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఆదివారం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,పథకాల ప్రారంభోత్సవం లో భాగంగా ఆత్మకూరు (ఎం) మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఏ ఒక్క పేదవాడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశం తో పలుమార్లు లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మీ కోసం, మీ సంక్షేమం కోసమే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పారదర్శకంగా ఎవ్వరి మధ్యవర్తిత్వం లేకుండా అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు.అనంతరం నూతనంగా ప్రారంభించిన సంక్షేమ పథకాలకు సంబంధించిన ఎంపిక పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.పేద ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం,తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో రాములు నాయక్, డిప్యూటీ తహసీల్దార్ సఫియుద్దీన్,మాజీ ఎంపీపీ తండా మంగమ్మ ,మాజీ జడ్పీటీసీ కె నరేందర్ గుప్తా, గ్రామ ప్రత్యేక అధికారి సునీల్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వ్యాస లక్ష్మారెడ్డి ,కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులను ఎంపిక చేసిన అధికారులపై చర్య తీసుకోవాలి

**ఆత్మకూరు (ఎం) జనవరి 26 ప్రభాతవార్త:**

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 4 సంక్షేమ పథకాలకు అర్హులను కాకుండా అనర్హులను గుర్తించిన అధికారులను సస్పెండ్ చేయాలని కోరుతూ ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎదుట గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. దీంతో నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామంలో సమగ్ర సర్వే చేపట్టి నిజమైన అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలను అందివ్వాలని డిమాండ్ చేశారు.గుంట భూమిలేని ఉపాధి హామీ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేసి ఇల్లు లేని



నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలి. గ్రామంలో ప్రజల అందరి సమక్షంలో సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు(ఎం) జనవరి 26 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంకు ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని బ్యాంకు ఆవరణలో మేనేజర్ ప్రశాంత్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద గ్రామీణ బ్యాంకుల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఒకటి అని, ఇంతకు ముందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ఉన్న తెలంగాణలోని బ్యాంకు శాఖలు అన్నింటిని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం చేశామని, జనవరి 1,,2025 నుంచి విలీనం అమలులోకి వచ్చిందన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్న కస్టమర్లకు సంబంధించిన ఏటీఎం కార్డులు,చెక్ బుక్కులు, బ్యాంకింగ్ యాప్ లు,ఆన్లైన్ బ్యాంకింగ్ లు ఇలా చాలా కష్టమర్ సర్వీస్ లో కొన్ని మార్పులు



జరిగాయన్నారు. అలాగే ముఖ్యంగా ఆర్టిజిఎస్, నెప్ట్ లావాదేవీలకు ఉపయోగించే ఐఎఫ్ఎస్ సి (నీలిది) కోడ్ కూడా మారిందని,ఇక పై టీజీఆర్ బి(గబిబితీ0006225) కోడ్ ను వినియోగించుకోవాలని తెలిపారు. షాప్ యజమానులు క్యూఆర్ కోడ్ స్కానర్ ను అప్డేట్ చేసుకోవాలని అలాగే బ్యాంకు అకౌంట్ ఉన్న ఖాతాదారులు ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు (ఎం) జనవరి 26 ప్రభాతవార్త**

: 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని మండలంలోని వివిధ ప్రభుత్వ ,ప్రైవేటు కార్యాలయాలు,పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వి రవికుమార్,ఎంపీడీవో కార్యాలయంలో జె రాములు నాయక్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై కృష్ణయ్య,మానవ వనరుల కేంద్రంలో ఎంఈఓ మహదేవరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వంశీకృష్ణ, విద్యుత్ కార్యాలయంలో ఏఈ ప్రవీణ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో బి రమేష్ గౌడ్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం ఫకీరయ్య, పిఎసిఎస్ కార్యాలయంలో జిల్లాల శేఖర్ రెడ్డి, వివిధ పార్టీల కార్యాలయాల్లో సంబంధిత అధికారులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటించడం హర్షనీయం

**రామన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగకు దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షనీయమని ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు నకిరేకంటి రవీందర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాల పాటు ఆయన చేసిన సామాజిక ఉద్యమాలకు అరుదైన గౌరవం దక్కిందన్నారు. కృష్ణమాదిగ, మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకుని ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించారన్నారు. మాదిగ దండోరా ఉద్యమంతో కృష్ణమాదిగ అనతి కాలంలో మాదిగలకు ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచారు. మాదిగ దండోరా ఉద్యమాన్ని ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపింపజేశారన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ స్టవ్, సిలిండర్ బహుకరణ

**రామన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త**



మండలంలోని బోగారం ప్రభుత్వ పాఠశాలకు ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయి కుమార్ గౌడ్ ఆదివారం గ్యాస్ స్టవ్, సిలిండర్ పాఠశాల సిబ్బందికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. విద్య కోసం ఎంత ఖర్చు అయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు

# ఆంజనేయులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బిసి కాలనీ కి చెందిన కాలేరు ఆంజనేయులు ఇటీవల అనారోగ్య కారణాల తో మృతి చెందారు.నిరుపేద కుటుంబానికి చెందిన ఆంజనేయులు మండల కేంద్రంలో ని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో గత కొన్ని సంవత్సరాలుగా అటెండర్ గా పనిచేశారు. ఆంజనేయులు మృతి చెందడంతో వృద్ధాప్యం లో ఉన్న ఆయన తల్లికి చేయూత నివ్వడానికి పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తమవంతు గా 80 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్లు జెల్ల వెంకటేశం, ఊట్కూరి నర్సింహ, జేవీఎస్ మణి, ఎమ్ డి అజీమోద్దీన్, గ్రామ పెద్దలు బట్టె కృష్ణమూర్తి, సాల్వేరు అశోక్, గోదాసు పృధ్విరాజ్, ఆముద లక్ష్మణ్, బూరుగు వెంకటేష్, సాల్వేరు లింగం, జాడ సంతోష్, అక్కేనపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు(ఎం) జనవరి 26 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంకు ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని బ్యాంకు ఆవరణలో మేనేజర్ ప్రశాంత్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద గ్రామీణ బ్యాంకుల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఒకటి అని, ఇంతకు ముందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ఉన్న తెలంగాణలోని బ్యాంకు శాఖలు అన్నింటిని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం చేశామని, జనవరి 1,,2025 నుంచి విలీనం అమలులోకి వచ్చిందన్నారు. అలాగే ముఖ్యంగా ఆర్టిజిఎస్, నెప్ట్ లావాదేవీలకు ఉపయోగించే ఐఎఫ్ఎస్ సి (నీలిది) కోడ్ కూడా మారిందని,ఇక పై టీజీఆర్ బి(గబిబితీ0006225) కోడ్ ను వినియోగించుకోవాలని తెలిపారు. షాప్ యజమానులు క్యూఆర్ కోడ్ స్కానర్ ను అప్డేట్ చేసుకోవాలని అలాగే బ్యాంకు అకౌంట్ ఉన్న ఖాతాదారులు ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి, జనవరి 26 ప్రభాతవార్త :*

జిల్లా వ్యాప్తంగా 76 వగణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఎం. హనుమంతరావు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లాలో అమలైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పై ప్రసంగించారు. నేటి నుంచి ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇం డ్లపథకాలు అమలు చేస్తూ, నూతన రేషన్ కార్డులుఅందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నాను. జిల్లాలో ప్రజా పాలన సేవా కేంద్రాలు 17 మండల పరిషత్ కార్యాలయలలో ఒకొక్కటి చొప్పున 17 మరియు 6 మున్సిపాలిటీ కార్యాలయలలో 8 కేంద్రాలు ,సమీకృత జిల్లా కార్యాలయల సముదాయములో ఒకటి, మొత్తం 26 ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు. ప్రజా పాలన సేవా కేంద్రాలకు వచ్చిన 45 వేల 68 దరఖాస్తుల వివరాలను పరిశీలించడం జరిగిందన్నా రు. జిల్లాలో ఇప్పటివరకు ఆర్ టి సి బస్సులలో 1 కోటి 4 లక్షల 96 వేల 322 మహిళా ప్రయాణికులకు 53 కోట్ల 5 లక్షల రూపాయలతో ఉచిత ప్రయాణం కల్పించనైనదన్నా రు. మహా లక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికరత , వంట గ్యాస్ సిలిండర్ ను తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో 500 రూపాయలకు ఎల్ పి జి సబ్సిడీ సిలిండర్ ఇవ్వాలని సంకల్పించి, అందులో భాగంగా మన జిల్లాలో 1 లక్ష 24 వెల 899 మంది మహా లక్ష్మి పథకం క్రింద అర్హులుగా గుర్తించి, 4 లక్షల 54 వేల 299 సిలిండర్ల ను అందచేసి 13 కోట్ల 96 లక్ష రూపాయలను వారి ఖాతాలలో సబ్సిడీ మొత్తమును జమ చేయడం జరిగిందన్నా రు. గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు 46 కోట్ల 98 లక్షల 29 వేల రూపాయల విలువ గల విద్యుత్ ను 1 లక్ష 46 వేల 312 మంది వినియోగదారులకు మార్చ్ 2024 నుండి జీరో బిల్ ఇవ్వడం జరుగుచున్నదన్నా రు.రైతుల సంక్షేమమే ప్రధాన కర్తవ్యంగా రాష్ట్ర ప్రభుత్వం భావించి, పంట ఋణ మాఫీ 2024 ప్రకారం మన జిల్లాలో ఇప్పటివరకి 3 దఫాలుగా పంట ఋణాలు తీసుకున్న 68 వేల 584 మంది రైతులకు 553 కోట్ల 82 లక్షల రూపాయలు ఋణ మాఫీ





చేయడం జరిగిందన్నా రు. 4వ దఫా కొరకు 111 కోట్ల 65 లక్షల రూపాయలు ఋణ మాఫీ చేయుటకు 11 వేల 691 మంది రైతులను గుర్తించి జమ చేసే ప్రక్రియ ప్రారంభమైందన్నా రు. మన జిల్లాలో 2024 25 సంవత్సరము రైతు భరోసా పథ్కక కొరకు ప్రతి గ్రామములో వ్యవసాయ మరియు రెవిన్యూ శాఖ ద్వారా సాగుకు యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా పోర్టల్ లో పొందుపరచడం జరుగుతుంది.ఈ ఆర్థిక సంవత్సరములో రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు ద్వారా 1 కోటి 68 లక్షల రూపాయలు గ్రామ పంచాయితీలకు జమ చేయడం జరిగిందన్నారు. మాతా శిశు ఆరోగ్య కిట్ పథకం ద్వారా ఇప్పటివరకు 13 వేల 382 మంది గర్భిణి స్త్రీలను నమోదు చేయడం జరిగిందన్నా రు. జనవరి 2024 నుండి ఇప్పటివరకు ఆయుష్మాన్ ఆరోగ్య క్రేంద్రాలు మరియు బస్తి దవాఖానలో ద్వారా 7 లక్షల 42 వేల 947 మంది బయట రోగులకి చికిత్స ఇవ్వడం జరిగిందన్నారు. 1 వేయి 910 పనులు పూర్తి అయినా యని,10 వ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాదించుటకు అభ్యాస దీపికలు అందచేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాజేష్ చంద్ర ,ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీ ర్లఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా అభివృద్ధి సం స్థచైర్మన్ బండ్రు శోభారాణి, డీసీపీ రాజేష్ చంద్ర, అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్, ఏసీపీ రాహుల్ రెడ్డి, ఆర్డీవో కృష్ణా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదతరులు పాల్గొన్నారు

# హామీల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*రుద్రారం(మిర్యాలగూడ), జనవరి 26 ప్రభాతవార్త*





ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కొరకు చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మిర్యాలగూడ మండలంలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన రుద్రారం గ్రామంలో అదివారం నిర్వహించిన గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ అత్మీయ భరోసా,రేషన్‌కార్డులు, రైతు భరోసా లబ్దిదారులకు మంజూరి దృవపత్రాలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, మండల ప్రత్యేకాధికారి,ఎడిఎ దేవ్‌సింగ్, తహశీల్దార్ హరిబాబు, ఎండిఓ శేషగిరిశర్మతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అయ౼న మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచ స్తున్నకాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం ఎకరాకు ఏడాదికి రూ.12వేల చొప్పున అందించడంతో పాటు ఇందిరమ్మ అత్మీయభరోసా పథకం కింద భూమి లేని నిరుపేద కుటుంబ ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 12వేలు అందిస్తుందని, పేదవాడి సొంత ఇంటికల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇంటి పథకాన్ని సొంత ఇంటి స్థలం గల వారికి ప్రాధాన్యత క్రమంలో అందించడంతో పాటు పదేళ్లుగా అర్హులకుఅందని రేషన్‌కార్డులను అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అందులో ఎలాంటి అపోహలకు అస్కారం లేకుండా ఫిబ్రవరి మొదటి వారం నుండి మార్చి అఖరి వరకు అందరికి ఈ పథకాలు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్‌నారాయణ్‌అమిత్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అ ందుతాయని, దీనిపై ఎవరు అందోళణ చెందాల్సి న అవసరం లేదని, వాటికి సంంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మండల పరిషత్ కార్యాలయంలో నిరంతరం కొనసాగుతుందన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు-51,ఇందిరమ్మఅత్మీయ భరోసా-25, రేషన్‌కార్డులు-59, రైతు భరోసా-1431 మంజూరి దృవపత్రాలను అందజేశారు. అనంతరం బైపాస్ రోడ్డు నుండిరుద్రారం వరకు భారీ ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే బిఎల్అర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సైదానాయక్, ఎంపిఓ మాతంగి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్కైలాబ్‌నాయక్, మాజీ ఎంపిటిసిలు అవుల రజితదేవేందర్‌రెడ్డి, మట్టపల్లి వెంకటేశ్వర్లు,ఇబ్రాయిల్, మాజీ సర్పంచ్ బొడ్డు మల్లయ్యయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బసవయ్యగౌడ్, నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, గుండు నరేందర్, బొడ్డు నరేష్‌యాదవ్, పాతకోటి సుధాకర్, నాగరాజుయాదవ్, ధీరావత్ భాస్కర్‌నాయక్, అర్ఐలు ఠాగూరు రామకృష్ణ, సత్యనారాయణ, ఇంచార్జి ఎపిఓ కళావతి, టిఎ లాలునాయక్, ఎఇఓ షఫి, పంచాయతీ కార్యదర్శులు బంటు సైదులు, టి.శ్రీనివాస్, రమేష్‌తో పాటు మణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పథకాలు ప్రారంభం

*మోతె.. జనవరి 26 ప్రభాతవార్త..*



మండల పరిధి లోని విభలాపురం గ్రామంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి నాలుగు ప్రజా సంక్షేమ పథకాలను మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్ ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నేటి నుంచి అమలులోకి వచ్చినయన్నారు. మండలంలో విభళాపురం గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సంఘమిత్ర, ఎంపీడీవో అంజనేయులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ మైనంపాటి గుర్వారెడ్డి, ఏఓ అరుణా,ఏ.ఎస్ ఓ శ్రీనివాసరెడ్డి, ఏపీవో నగేష్ ,రెవిన్యూ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## :ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*చౌటుప్పల్, జనవరి 26 ప్రభాతవార్త*

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కుండా ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం నిరంతంర పాటుపడుతున్నామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మసీదుగూడెంలో ఆయన ఆదివారం అర్హులకు ఆయా పథకాల కింద మంజూరు చేసిన హామీ పత్రాలను అందజేశారుదీ సందర్భంగా నూతన రేషన్ కార్డుల కింద 61 మందికి, ఇందిరమ్మ ఇండ్లకు 53 మందికి, బరోసా కింద 21 మందికి, రైతు బరోసా కింద 617 మందికి ప్రభుత్వం మంజూరు చేసిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను అమలుకై నిరంతరం పాటుపడతామన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎంపిడిఓ సందీప్‌కుమార్, మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, పాశం



సంజయ్‌బాబు, కొయ్యడ సైదులు, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, మొగుదాల రమేష్‌గౌడ్, వీరమల్ల సత్తయ్యగౌడ్ తదితరులున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*జనవరి 26 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్ ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్ పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్ పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్ర రెడ్డి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో ఉమాశ్రీ విద్యుత్ సబ్స్టేషన్లో ఏ ఈ బిక్షపతి ఐకెపి కార్యాలయంలో ఏపీఎం యాదగిరి ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మాలతి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శైలజ కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ బిజెపి మండల పార్టీ కార్యాలయంలో శత్రు నాయక్ నాయక్ టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ప్రధాన చౌరస్తాలో లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ ,అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి ఎంపీ ఓ వెంకటేశ్వర్లు సూపరింటెంట్ వినోద్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ కల్పన ఆర్ఐలు జహంగీర్ రఘు రామారావు సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ అన్ని శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు

## రాజపేట మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*రాజపేట, జనవరి 26 ప్రభాతవార్త*

రాజపేట మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని గ్రామాలలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. రాజపేట మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజేశ్వర్, తహసిల్దార్ కార్యాలయం వద్ద దామోదర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద నాగవేణి, పోలీస్ స్టేషన్ వద్ద అనిల్ కుమార్, ఉన్నత పాఠశాల లో సట్టు జయంత బాలికల పాఠశాలలో కిరణ్, పాల సెంటర్ వద్ద సంధిల భాస్కర్ గౌడ్, గ్రామపంచాయతీ వద్ద కార్యదర్శి వెంకటేష్, అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయాల వద్ద కార్యదర్శిలు అంగన్వాడీ కేంద్రాల వద్ద టీచర్లు, పలుచోట్ల ప్రముఖులు జాతీయ జెండాలు ఎగురవేశారు. రాజపేట మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో బల్ల దామోదర్ ఉట్కూరు అశోక్ గౌడ్, సట్టు తిరుమలేష్, ఆడెపు శ్రీశైలం, ఎర్రగోకుల జశ్వంత్, నమిల కేదారి, బిర్రు సుదర్శన్, గౌటే లక్ష్మణ్, ఆర్యవైశ్యులు నంగునూరి రాజు, పెద్ది సంతోష్, బెజుగం చంద్రశేఖర్, పుల్లూరు శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు, ఉప్పల రమేష్, ఆంజనేయులు, సురేష్, బిర్రు శ్రీనివాసులు, బిర్రు పాండు, పలువురు పాల్గొన్నారు.

## సాగునీరు ఇచ్చేవరకు పోరాటమాగదు..

*రాజపేట, జనవరి 26 ప్రభాతవార్త.*

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఇచ్చిన



హామీని వెంటనే నిలబెట్టుకోవాలని అప్పటివరకు రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని, కాలేశ్వరం 15వ, ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి సాగునీరు అందే వరకు రైతుల పక్షాన జెఎసి ఉంటుందని మండల అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్ స్పష్టం చేశారు. ఆదివారం రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహంకు వినతి పత్రం అందజేసిన అనంతరం రాజపేట మండల రైతు జేఏసీ గౌరవ అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మాజీ పాల సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావులు రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపి మాట్లాడారు. నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి పలువు మద్దతు పలికారు.

## రాజపేట ఎస్సై కి బిజెపి సన్మానం

*రాజపేట, జనవరి 26 ప్రభాతవార్త .*



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా వచ్చిన ఎస్ఐ అనిల్ కుమార్ ని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూర్ అశోక్ గౌడ్, గాండ్ల నర్సింగారావు, బెడిద కృష్ణ, దాచేపల్లి శ్రీనివాస్, చలమల్లపల్లి లక్ష్మణ్, సాధన బోయిన శంకర్, రెడ్డి నర్సింలు, కొన్నె విజయ్, ఎక్కల దేవి శ్రీహరి, జన్నె సిద్ధులు, సంగెం మధు, చిగుళ్ల బీరయ్య, కరుణాకర్ రెడ్డి, ఆంజనేయులు, మేక రవి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు పథకాల ఎంపిక గ్రామంగా బూరుపల్లి

*రాజాపేట, జనవరి 26 ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు అమలు రాజపేట మండలం బూరుపల్లి గ్రామంలో చేపట్టి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పచ్చని తోరణాలు పూలమాలలు అలంకరించి ప్రత్యేకంగా టెంపుల్ వేసి పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటగా ముఖ్యమంత్రి సందేశం వినిపించి, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్ మాట్లాడుతూ నాలుగు పథకాల ఎంపిక నిరంతర ప్రక్రియని మిగిలిన వారిని కూడా విడతలుగా మంజూరి అవుతాయని అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ తహసిల్దార్ దామోదర్ ఎంపీ ఓ ఆవుల కిషన్ ఎంపీడీవో నాగవేణి ఏవో పద్మజ లు వివరాలు చెబుతూ గ్రామంలో కొత్తగా 387 మంది కి రైతు భరోసా, 17 మందికి ఆత్మీయ భరోసా, 67 మందికి కొత్త రేషన్ కార్డులు, పేర్ల నమోదు, నలవేడు మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి చైతన్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పలువురికి సన్మానం చేసి కృతజ్ఞతలు చెప్పారు. పండుగ వాతావరణంలో కార్యక్రమం జరిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

## వీర మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

*మోటకొండూర్ జనవరి 26*



వర్టూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త

గట్టికొప్పుల వీరమల్లయ్య ఆదివారం మరణించడంతో వీరమల్లయ్య భౌతికకాయానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు య్నెల్లల సంజీవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వర్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో భగీరథ పైపు పగిలి వృధాగా పోతున్న నీరు.

*రాజాపేట, జనవరి 26 ప్రభాతవార్త*

సమీపంలో మిషన్ భగీరథ నీటి పైపు పగిలి వృధాగా నీరు పోవడంతో పాటు ప్రయాణికులకు ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆదివారం ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు చెప్పినప్పటికీ స్పందించడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*ఆలేరు, జనవరి 26 ప్రభాతవార్త*



ఆలేరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆదివారం 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణచందర్, సీనియర్ అసిస్టెంట్ సురేష్, స్వామి, ఉపేందర్, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, కార్తీక్, సాయి తేజ, వెంకటేష్, ఉపేందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు కంప్యూటర్లు బహుకరించడం హర్షనీయం

*తుర్కపల్లి ,జనవరి 26 ప్రభాతవార్త*



పాఠశాలకు కంప్యూటర్లు బహుకరించడం హర్షనీయమని ప్రధానోపాధ్యాయురాలు బలమని అన్నారు ఆదివారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన యువకులు, చిక్కరాజు, గుజ్జ మనోహర్, రమేష్ లు కంప్యూటర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు 30 వేల రూపాయల కంప్యూటర్లు బహుకరించడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం వారిని సన్మానించారు. పాఠశాలకు గత 20 సంవత్సరాల నుండి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆటల పోటీలకు బహుమతులుగా గ్రామానికి చెందిన మెరుగు సురేష్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గడికోటలో జెండా ఎగరవేస్తున్న ఆర్కియాలజీ సభ్యులు అశోక్ గౌడ్.

*రాజపేట, జనవరి 26 ప్రభాతవార్త*



గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రాజపేట మండల కేంద్రంలో రెండు జెండావిష్కరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామి వివేకానంద విగ్రహం వద్ద రాక్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించబడగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎస్సై అనిల్ కుమార్ చేతుల మీదుగా జరిగింది. చారిత్రాత్మక రాజావారి గడికోటలో బురుజు గోడపై జాతీయ జెండాను ఆర్కియాలజీ సభ్యులు అశోక్ గౌడ్ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నాయకులు పలువురు ప్రముఖులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రజలు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెవికె శాస్త్రవేత్తలకు, ఆరోగ్య మిత్రకు ప్రశంసా పత్రం

*గరిడేపల్లి, జనవరి 26, ప్రభాతవార్త*



మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, కల్మలచెరువు గ్రామంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం సూర్యాపేటలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్యాలాల్ పవర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు. కెవికెలో పనిచేస్తున్న సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తో పాటు పట్టు విభాగ శాస్త్రవేత్త డాక్టర్ టి మాధురి అందించిన సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలను అందజేశారు. దీంతోపాటు మండలంలోని కల్మలచెరువు గ్రామంలో ఆరోగ్య మిత్రగా గత 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న గురు ప్రసాద్ కు అందించిన సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ

*హుజూర్ నగర్ రూరల్ ,జనవరి26, ప్రభాతవార్త:*

మండలంలోని బూరుగడ్డ గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్దులకు గ్రామానికి చెందిన యరగాని నాగరాజు ఆదివారం టై, బెల్టులు బ్యాడ్జీ లను అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు టై, బెల్టులు అందజేసినట్టు నాగరాజు తెలిపారు. రానున్న రోజుల్లో బూరుగడ్డ మాచవరం గ్రామల్లోని పాఠశాలల్లో చదివే విద్యార్దుల కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు . కార్యక్రమంలో మేరిగ మట్టపల్లి, చిమట సైదులు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఎస్.పద్మ , ఉపాధ్యాయులు రేణుక,శాంతి,సుధ,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు.

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 26 , ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలలో , వివిధ కాలనీలలోని కూడళ్ళ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాలను ఆలపించారు. ఎంపీపీ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో లావణ్య , లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్, బూరుగడ్డ గ్రామపంచాయితీ ఎదుట మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ లు జాతీయ జెండా ను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగ స్పూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని వారు అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

*చింతలపాలెం (ప్రభాత వార్త) డిసెంబర్ 26 :*

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తహసీల్దార్ సురేందర్ రెడ్డి అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రభుత్వ పథకాలు కార్యక్రమమును ఆదివారం మండల పరిధిలోని వజినేపల్లి గ్రామంలో ప్రారంభించారు...రైతు భరోసా కింద 563 మంది లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో 91 మందికి, కొత్త రేషన్ కార్డులు 199 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 93 లబ్ధిదారులకు మంజూరైనా పత్రాలను అందజేయడం జరిగిందిన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వై శ్రీనివాస్ రెడ్డి , మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ భూపాల్ రెడ్డి , వ్యవసా యా అధికారి శశాంక్ , ఏపీవో జ్యోతి, పంచాయతీ కార్యదర్శి డి శ్రీకాంత్ రెడ్డి మరియు మండల స్థాయి, గ్రామ స్థాయినాయకులు,ప్రజాప్రతినిధులు , పెద్దలు,యువకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు.

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 26 , ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలలో , వివిధ కాలనీలలోని కూడళ్ళ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాలను ఆలపించారు. ఎంపీపీ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో లావణ్య , లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్, బూరుగడ్డ గ్రామపంచాయితీ ఎదుట మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ లు జాతీయ జెండా ను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగ స్పూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని వారు అన్నారు.

## అధికారులు గులాం గిరి మానుకోండి

*నేరేడుచర్ల జనరల్ 26 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారులుగులాంగిరిమానుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి హెచ్చరించారు, ఆయన ఆదివారం సాయంత్రం నేరేడుచర్లలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి దీక్షను విరమప్ప చేసి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసులతోపాటు, ప్రభుత్వ ఉద్యోగ ులుచట్టబద్ధంగా గౌరవంగా విధులు నిర్వహించాలని సూచించారు, పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలు లాగా మండల పార్టీ అధ్యక్షులు లాగా పనిచేస్తున్నారని ఆరోపించారు, మంత్రులు శాసనసభ్యులు భూముల ఆక్రమణ, అవినీతిపై టిఆర్ఎస్ పార్టీ కంటే ప్రజలే ముందు తిరుగుబాటు ప్రారంభించారని, ఈ సమావేశంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడుఅరి బండి సురేష్ బాబు సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని మారయ్య గౌడ్, మండల పట్టణ ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, చిత్తలూరు పెద్ద సైదులు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులుహుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సైదిరెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లె పంగునాగరాజు, పసుపులేటి సైదులు, ఇంజమూరి రాజేష్, వినాయక రావ్, ఇంజమూరి రాములు, అనంత శ్రీనివాస్ గౌడ్, ఇనపాల పిచ్చిరెడ్డి, హుస్సేన్, ఆకుల జగతయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు

## నాలుగు దశాబ్దాలుగా పరిశ్రమ అభివృద్ధిలో కార్మికులదే కీలక పాత్ర

*మఠంపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

నాలుగు దశాబ్దాలుగా పరిశ్రమ అభివృద్ధిలో కార్మికులదే కీలకపాత్రని సాగర సిమెంట్ పరిశ్రమ ఎండి ఆనంద రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని సాగర్ సిమెంట్ పరిశ్రమలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పరిశ్రమలో ఏర్పాటు చేసిన 50 మీటర్ల ఎత్తు జాతీయ జెండాను ఎండి ఆనంద రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సిమెంట్ పరిశ్రమలు కొంత కాలంగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని రెండు సంవత్సరాలలో ఉత్పత్తి సామర్థ్యం మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పరిశ్రమలకు సహకారాన్ని అందిస్తున్నాయని అన్నారు ఈ ప్రాంతంలో పరిశ్రమ నెలకొల్పిన నాటి నుండి పరిశ్రమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని విద్య వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని సి ఎస్ ఆర్ నిధులతో పేద విద్యార్థులకు ప్రోత్సాహకాల అందిస్తున్నామని అన్నారు పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమంది కార్మికులకు ఉపాధి లభిస్తుందని అన్నారు ముందుగా పరిశ్రమ వ్యవస్థాపకులు దివంగత సమ్మిడి వీరారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పరిశ్రమలో వేలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు పరిశ్రమ వార్షికోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి ఈ కార్యక్రమంలో పరిశ్రమ హెడ్ ఆఫీస్ సీనియర్ అధికారి మోహన్ రెడ్డి పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎంవి రమణమూర్తి అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వి సుబ్రహ్మణ్యం పరిశ్రమ ప్రతినిధులు ఆనంద రెడ్డి సుబ్రహ్మణ్యం తూడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

*..నూతనకల్.. జనవరి 26 ప్రభాతవార్త.*

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహేంద్రనాథ్, పిఏసిఎస్ కార్యాలయంలో పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ఆశ్రిత, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి రవికుమార్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రమణాకర్, మండల విద్యాధికారి కార్యాలయంలో విద్యాధికారి రాములు నాయక్, విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఏఈ ప్రణయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,ఆయా గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాలలో పంచాయితీ కార్యదర్శులు, జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ప్రత్యేకించి మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు వివిధ రకాల పిరమిడ్స్ ను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*. ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

లబ్ధిదారులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వం ప్రారంభిస్తున్న నాలుగు పథకాలను జాజిరెడ్డిగూడెం మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో ప్రారంభించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన జాబితాలోని లబ్ధిదారులకు విడతల వారీగా పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఇంకా పథకాలకు దరఖాస్తులు చేసుకునేవారు మండల కార్యాలయంలో దరఖాస్తులను అందించవచ్చని ఇది నిరంతర ప్రక్రియనే తెలిపారు . ఈరోజు రైతు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 28 మందికి, ఇందిరమ్మ ఇండ్లు123 మందికి, రేషన్ కార్డులు 85 మందికి, రైతు భరోసా 351 మందికి మంజూరు పత్రాలు అందజేసిన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి, ఎంఈఓ బాలునాయక్,ఎంపీఓ గోపి,ఏఓ గణేష్, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సత్యం,నసీర్,ఏపీఓ ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి లింగయ్య,సాగర్ల బుచ్చయ్య, భాస్కర్ రెడ్డి,శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం డైరీ ఆవిష్కరణ

*మోతె... జనవరి 26 ప్రభాతవార్త*



...మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామం లో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం డైరీ ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు ఆగ్రోస్ సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, ఉర్లుగొండ మాజీ సర్పంచ్ మామిడి అనిత వెంకటేశ్వర్లు, మాజి సర్పంచ్ మిక్కిలినేని ఇందిరా పురుషోత్తం, మండల యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, ఖమ్మం పాటి ఉప్పలయ్య ,షేక్ జానీమియా , కలగాని నరసయ్య, భానోత్ నగేష్, మూడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

*నాగారం జనవరి 26 ప్రభాతవార్త*

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మాపురం గ్రామంలో రైతు భరోసా కు 572 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు12 మంది లబ్ధిదారులను 69 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను 115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్టు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీవో మారయ్య గ్రామ స్పెషల్ ఆఫీసర్ చందన ఏవో కృష్ణ కాంత్ ఎం పి ఎస్ ఓ చింతమల రమేష్ పంచాయతీ కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ కు ప్రశంసా పత్రం

*. తుంగతుర్తి జనవరి 27. ప్రభాతవార్త*

తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ కు ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ మేరకు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో పాటు పలువురు సీఐను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.